TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక

నమస్తే భారత్ తెలుగు దినపత్రిక NAMASTHE BHARAT TELUGU DAILY

మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలను, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులను మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు

- ఎడిటర్ డెస్క్ - 9490617666

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 68 గురువారం, ఏప్రిల్ 02, 2026 , పేజీలు - 08 వెల : 4/-

## కాంగ్రెస్ ప్రిన్స్‌కు వందోసారి కూడా

# ఓటమి ఖాయం



**గువాహటి:** అస్సాం గత పదేళ్లుగా గణనీయమైన అభివృద్ధిని సాధించిందని, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయేను మరోసారి రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారనే నమ్మకం తనకు ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. గోగముఖ్‌లో బుధవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచారసభలో ప్రధాని మాట్లాడుతూ, ప్రజల ఉత్సాహాన్ని చూస్తుంటే అభివృద్ధి, సుస్థిరతకే పట్టంకట్టనున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోందన్నారు.'ఈసారి ఎన్నికలు వికసిత్ భారత్ నిర్మాణానికి జరుగుతున్న ఎన్నికలు. అస్సాంలో బీజేపీ హ్యాట్రిక్ విజయంతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది' అని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి హ్యాట్రిక్ పరాజయం, ఆ పార్టీ యువరాజు రాహల్‌కు వందోసారి ఓటమి ఖాయమని చెప్పారు. మూడోసారి ప్రధానిగా తాను హ్యాట్రిక్ సాధించానని, అస్సాంలో బీజేపీని కూడా హ్యాట్రిక్ విజయంతో ప్రజలు ఆశీర్వదిస్తారనే గట్టి నమ్మకంతో ఉన్నానని పేర్కొన్నారు.బీజేపీ ఎన్నికల మేనిఫెస్టోను మోదీ ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి ఆవాస్ యోజనతో అస్సాంలోని 15 లక్షల కుటుంబాలు లబ్ది పొందుతాయని, ఇంతవరకూ ఇళ్లు రాని ప్రతి ఒక్కరికీ పక్కా ఇల్లు ఇచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. పేద కుటుంబాలను కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్య కల్పిస్తామన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాతామని, ఉమ్మడి పౌర స్మృతి అమలు చేస్తామని పేర్కొన్నారు. 126 మంది సభ్యుల అస్సాం అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికలు జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## సీజ్ ఫైర్‌పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యం, నిరాధారం



**అమెరికా:** పశ్చిమాసియాలో యుద్ధం మొదలై 33వ రోజుకు చేరుకుంది. పరస్పర దాడులతో ఉద్రిక్తత పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఓవైపు యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధం ఉన్నారని వార్తలు వస్తున్నాయి. కానీ అమెరికా దాడులను ఉద్రిక్తతం చేస్తోంది. పశ్చిమాసి యాలో సైన్యాన్ని కూడా మోహరిస్తోంది. అమెరికాను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామంటూ ఇరాన్ చెబుతోంది.

# పుదుచ్చేరి, కేరళలో

## భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం



**హైదరాబాద్, ఏప్రిల్ 1:** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆలయ బుధవారం పుద్దుచ్చేరి పర్యటనకు బయలుదేరి వెళ్లారు. షెడ్యూల్ ప్రకారం, భట్టి విక్రమార్క గురువారం, శుక్రవారం రెండు రోజుల పాటు పుదుచ్చేరిలో విస్తృతంగా పర్యటించనున్నారు. అక్కడ జరగనున్న ఎన్నికల ప్రచార సభల్లో, రోడ్ షోలలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపున్నారు.పుదుచ్చేరి పర్యటన ముగించుకుని, ఈ నెల 4వ తేదీన కేరళా రాష్ట్రాలనికి వెళ్లనున్నారు. కేరళలోని పతనంతిట్ట నియోజకవర్గంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో భట్టి పాల్గొంటారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాల ప్రజలకు వివరిస్తూ ప్రచార జోరు పెంచనున్నారు. అక్కడ కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించి, తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు.

## హైదరాబాద్‌లో 10 టన్నుల కుళ్లిన మాంసం సీజ్

# నలుగురి అరెస్ట్



**హైదరాబాద్, ఏప్రిల్ 1:**నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్‌ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వఉంన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది.ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్ర దేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకల ను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచే స్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసా న్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు ంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు

# స్కూల్ పిల్లలకు పండగే

## తెలంగాణలో భారీగా వేసవి సెలవులు!



**హైదరాబాద్:**తెలంగాణలో ఎండలు ముదురుతున్న వేళ పాఠశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి వేసవి సెలవుల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే పరీక్షల హడావుడిలో ఉన్న విద్యార్థులు, ఈ సెలవుల ప్రకటనతో ఎంతో ఖుషీ అవుతున్నారు. ఈ ఏడాది ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం ముందుగానే ఈ నిర్ణయం తీసుకుంది.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24వ తేదీ నుంచి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ వేసవి విరామం జూన్ 11 వరకు కొనసాగుతుంది. అంటే ఈసారి విద్యార్థులకు మొత్తం 48 రోజుల పాటు భారీగా సెలవులు లభించనున్నాయి. వేసవి సెలవులు ముగిసిన తర్వాత, తిరిగి జూన్ 12వ తేదీన 2026-27 కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సెలవుల కంటే ముందే సిలబస్‌ను పూర్తి చేయాలని, అవసరమైతే అదనపు తరగతులు నిర్వహించి విద్యా ప్రణాళికను సజావుగా ముగించాలని పాఠశాల యాజమాన్యాలకు అధికారులు సూచించారు. మరోవైపు, ఎండలు తీవ్రం కాకముందే సెలవుల తేదీలను ప్రకటించడంపై తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సెలవుల ప్రకటన రావడంతో పిల్లలు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు, సమ్మర్ వెకేషన్ ప్లాన్ చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు.

## అమరావతిని ఇంచు కూడా

# కదిలించలేరు



**నెల్లూరు, ఏప్రిల్ 1:** వింజమూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన కొనసాగుతోంది. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని. ఆమోదం పొంది (గురువారం) రాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు.ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు.ఈ ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్ట్‌ను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన పెరగడం లేదని.. అందుకే పీ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రజల పోరాటాన్ని నవ్వులపాలు చేసే విధంగా


# కాంగ్రెస్ పాలన సాగుతోంది



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:** ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతిని ధ్రువీకరిస్తూ బుధవారం లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2026పై చర్చ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సుదీర్ఘమైన పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. కాంగ్రెస్ ప్రభుత్వం 1969లో జై తెలంగాణ అన్నందుకు 369 మంది ఉద్యమకారులను కాల్చి చంపింది. ఆ తర్వాత చివరిదశ తెలంగాణ ఉద్యమంలోనూ.. 1,200 మంది ఆత్మబలిదానం చేశారు. వారి త్యాగంతోనే తెలంగాణ వచ్చింది. నాలుగు కోట్ల మంది ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ తెచ్చుకున్నారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత.. తెలంగాణతోపాటుగా ఆంధ్రప్రదేశ్ కూడా పోటీగా అభివృద్ధి చెందాలని భావించాం. కానీ అక్కడి మా సోదర, సోదరీమణులు మాకు రాజధాని లేదని బాధపడే పరిస్థితి నెలకొనడం దురదృష్టకరం. ఈరోజు బిల్లుపై చర్చ సందర్భంగా.. కాంగ్రెస్ సభ్యులు కొందరు.. తెలంగాణకు విమానాశ్రయాలు లేవని చెప్పారు. తెలంగాణలో విమానాశ్రయాలు లేకపోవడానికి కారణం ఎవరు? ఆ పాపం ఎవరిదో చెప్పగలరా? ఆంధ్రప్రదేశ్‌లో 8 విమానాశ్రయాలున్నాయంటే.. తెలంగాణలో కేవలం ఒక ఎయిర్ పోర్ట్ మాత్రమే ఉంది. అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి విమానాశ్రయాలు ఇవ్వలేదు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొత్తగూడెం, వరంగల్, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాలకు భూమి కోసం నాటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖలు రాసినా.. భూములు కేటాయించలేదు.. కనీసం స్పందించలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొత్తలో వరంగల్, ఆదిలాబాద్‌లలో విమానాశ్రయాల ఏర్పాటుకు భూములు కావాలని కోరినా.. బీఆర్ఎస్ వ్యవహరించిన తీరే కాంగ్రెస్ ప్రభుత్వం సైతం వ్యవహరించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు రైల్వేలు, జాతీయ రహదారుల అభివృద్ధి జరగలేదు.తెలంగాణ అనేక రకాలుగా వెనుకబడింది కాబట్టే.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వచ్చింది. కచ్చితంగా .. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతి రాజధాని కావాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఇవాళ ఆ దిశగా ఓ సానుకూలమైన పరిస్థితి రావడం చాలా సంతోషంగా ఉంది. అంతేకాకుండా.. అన్నదమ్ముల్లాగా ఈ రెండు రాష్ట్రాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలంగాణ వచ్చిన తర్వాత ఏపీలో కూడా గిరిజన కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటైంది. అంతేకాకుండా.. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తోంది. అలాగే తెలంగాణలోనూ రైల్వేలు, జాతీయ రహదారులు మొదలుకుని అన్ని రకాల అభివృద్ధి పనులకు కేంద్రం అండదండగా నిలుస్తోంది. 42 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ ఏకకాలంలో చేసుకుంటున్నాం. గతంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులుంటే.. ఈ పదేళ్లలో.. అదనంగా దాదాపు 3 వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం జరిగింది.కాంగ్రెస్ పార్టీ.. తెలుగు రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసింది కాబట్టే.. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు రాష్ట్రాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఇవాళ తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన.. అమరావతి రాజధానిగా ఏర్పాటవుతున్న సందర్భంగా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక అభినందనలు. అమరావతి అద్భుతమైన రాజధానిగా అభివృద్ధి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన

# కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సీరియస్ అయ్యారు. రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు.గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు.కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గాయపడిన భక్తులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలన్నారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కవిత

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

**నమస్తే భారత్ / ఉట్కూర్ మండలం**



ఉట్కూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకోవడం జరిగినది. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ గా రిషిక ఐదవ తరగతి, మండల విద్యాధికారిగా సౌమ్య 4వ తరగతి అదేవిధంగా ప్రధానోపాధ్యాయులుగా ప్రదీప్ ఐదవ తరగతి పిఈటి గా రంజిత్ చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయులుగా అక్షిత నందకుమార్ అవినాష్ చంద్రశేఖర్ మీనాక్షి రాధిక అజయ్ కుమార్ మంజునాథ్ హర్షవర్ధన్ శ్రీనిధి వ్యవహరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆర్.నర్సిములు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ టీచర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" -- పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం







**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

**- గార్డాసిల్-4 వ్యాక్సినేషన్ కార్యక్రమం.**



**నమస్తే భారత్ :-మరిపెడ**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ )లో 14 ఏళ్లు నిండిన బాలికలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడుతోందిఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ, భవిష్యత్తులో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న గార్డాసిల్-4 వ్యాక్సిన్ అత్యంత సురక్షితమైనదని, 14 నుండి 15 ఏళ్ల లోపు బాలికలందరికీ ఇది ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. తల్లిదండ్రుల నుండి తప్పనిసరిగా అనుమతి పత్రం తీసుకున్న తర్వాతే టీకా వేయడం జరుగుతోంది. యు -విన్ పోర్టల్ లో టీకా పొందిన ప్రతి బాలిక వివరాలను కేంద్ర ప్రభుత్వ .యు -విన్ పోర్టల్‌లో నమోదు చేసి, వారికి డిజిటల్ సర్టిఫికేట్‌లను అందజేస్తున్నారు.
టీకా వేసిన తర్వాత తలెత్తే ఏవైనా స్వల్ప అనారోగ్య సమస్యలను ఎదుర్కోవడానికి పీహెచ్ ప్రత్యేక(అడవర్స్ ఈవెంట్స్ ఫాలోయింగ్ ఇమ్యూనిజషన్ ) మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు చేశారు. ఈ వ్యాక్సినేషన్ సేవలు మరిపెడ పీహెచ్ లో అన్ని పని దినాలలో అందుబాటులో ఉంటాయని, తల్లిదండ్రులు తమ పరిధిలోని ఏఎన్ఎం లను సంప్రదించి తమ పిల్లలకు టీకా వేయించాలని డాక్టర్ రవి కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజిత, మంగమ్మ, సూపర్వైజర్ లక్ష్మికుమారి, స్టాఫ్ నర్స్ పద్మ, రత్న కుమారి మరియు ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.?

# ఖానాపురంలో హెచ్ పివి వ్యాక్సినేషన్ ప్రారంభం

**ఖానాపురం ఏప్రిల్ 1 (నమస్తే భారత్ ) :**
ఖానాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పివి వ్యాక్సినేషన్ ప్రోగ్రాం (హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్)14 సంవత్సరాలు నిండిన బాలికలకు వ్యాక్సిన్ వేయడం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జ్యోతి,స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ లాంచనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ హెచ్ పివి టీకా బాలికలు తమ 14వ పుట్టినరోజు జరుపుకున్న వారు ఇంకా 15 సంవత్సరాలు నిండని వారికి మాత్రమే (14 నుండి 15 లోపు వయసు బాలికలకు)
ఈ టీకా గర్భాశయ క్యాన్సర్,జననేంద్రియ క్యాన్సర్ గొంతు క్యాన్సర్,హ్యూమన్ పాపిలోమా వైరస్ కు సంబంధించిన క్యాన్సర్లను నివారిస్తుందని వివరించారు.
చాలా సురక్షితమైన టీకాను బాలికలు తప్పనిసరిగా వేసుకోవాలని కోరారు. ఇప్పటివరకు ఈ వ్యాక్సిన్ మెడికల్ కళాశాల యందు మాత్రమే వేస్తున్నారని నేటి నుండిప్రాథమిక



ఆరోగ్య కేంద్రాలలో పని దినాలలోఉదయంతొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల లోపు వ్యాక్సిన్ వేస్తారని తెలిపారు. తల్లిదండ్రుల అనుమతి మరియు ఆధార్ కార్డు ఉండాలన్నారు. ఈ వ్యాక్సిన్ ఇంతకుముందే వేసుకున్న వారికి, గర్భిణీ స్త్రీలకు ,14 సంవత్సరాల లోపు వారికి ,ఇంతకుముందు ఏదైనా వ్యాక్సిన్ తోరియాక్షన్ ఉన్నవారికి ,తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి ఈ వ్యాక్సిన్ వేయరని తెలిపారు. ఈ టీకా ఒక వైయల్ లో ఒక డోస్ వ్యాక్సిన్ మాత్రమే ఉంటుందని,మోతాదు 0.5 ఎంఎల్ వ్యాక్సిన్ ఎడమ చేతికి ఇంట్రా మస్కులర్గా సింగల్ డోస్ ఇస్తారని తెలిపారు. ఇది చాలా సురక్షితమైన వ్యాక్సిన్ అని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ ఖానాపురం మండలంలోని బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేసుకోవాలని ఈ టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీఆఫీసర్ శ్రీనివాస చారి ,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి , నర్సింగ్ ఆఫీసర్ సబిత , శిరీషహెల్త్ అసిస్టెంట్ లుగొడిశాల భాస్కర్,రాంప్రసాద్ రెడ్డి
మోక్ష మేరీ,వైద్య సిబ్బందిహరికిషన్,సంధ్య, సులోచన ఆశాలు పాల్గొన్నారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**- ఒరిజినల్ భూమి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మిస్సింగ్**



**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ జిల్లా, మరిపెడ మండలం, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని నేతావత్ తండా నివాసి అయిన నేతావత్ రేణుక (భర్త: చందర్) కి చెందిన వ్యవసాయ భూమికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ (నంబర్: 102/2024) పోయింది. మరిపెడ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 231/ఉ/3 లో గల 0.3200 గంటల (32 కుంటలు) భూమికి సంబంధించిన ఈ ఒరిజినల్ పత్రాలను, ఇంటి నుండి జిరాక్స్ కోసం తీసుకువెళ్తున్న క్రమంలో బస్సులో ఎక్కడో జారిపోయాయి. ఈ విషయమై మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఎవరికైనా ఈ పత్రాలు లభిస్తే ఈ క్రింది చిరునామాకు లేదా ఫోన్ నంబర్‌కు 83741 35075 సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాము. చిరునామా:నేతావత్ రేణుక,నేతావత్ తండా, మరిపెడ. మండలం,మహబూబాబాద్ జిల్లా.

# ఐదోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బీరంగూడ జగన్ మోహన్ రెడ్డి

**షాద్‌నగర్ బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా**

**నమస్తే భారత్ షాద్‌నగర్, ఏప్రిల్ 01:**షాద్‌నగర్ అదనపు జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం మధ్యాహ్నం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఐదోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన బీరంగూడ జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సునీల్ గౌడ్, ఏవి కృష్ణారావు హాజరై నూతన పాలకవర్గ సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బీరంగూడ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కక్షిదారులకు సత్వరంగా మరియు ఖచ్చితమైన న్యాయసేవలు అందించడం ప్రతి న్యాయవాది బాధ్యత అని పేర్కొన్నారు. బార్ మరియు బెంచ్ మధ్య సమన్వయం బలంగా ఉండాలని, న్యాయవ్యవస్థపై ప్రజలకు విశ్వాసం పెంపొందించేలా పని చేయాలని సూచించారు. కోర్టు పరిసరాల్లో పార్కింగ్ సమస్య పరిష్కారం, వెల్ఫేర్ స్టాంపుల





అందుబాటు, గార్డెనింగ్, టాయిలెట్ పునర్నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ, షాద్‌నగర్ కోర్టు రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేక గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల క్రితం మున్సిఫ్ కోర్టుగా నలుగురు న్యాయవాదులతో ప్రారంభమైన ఈ కోర్టు, ప్రస్తుతం జిల్లా కోర్టుగా 168 మంది న్యాయవాదులతో కొనసాగడం ప్రాంత అభివృద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఎంఏ కరీం, కంచి రాజగోపాల్, చెంది మహేందర్ రెడ్డి తదితరులు నూతన మరియు మాజీ పాలకవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఐదోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన జగన్ మోహన్ రెడ్డికి భారీ గజమాలతో ప్రత్యేక సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సబియా సుల్తానా, జనరల్ సెక్రటరీ చెక్కలి శ్రీనివాస మూర్తి, జాయింట్ సెక్రటరీ శ్రీకాంత్ గౌడ్, ట్రెజరర్ ఎండి రహిమోద్దీన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ డ్యాగ శంకర్, లైబ్రరీ సెక్రటరీ జయమ్మతో పాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యారంగంలో మెరుగు శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం:టేకులపల్లి కాంప్లెక్స్ టీచర్లు



**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 1**
విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం మరియు పాఠశాల సమగ్ర అభివృద్ధి కోసం 35 ఏళ్ల పాటు నిరంతరాయంగా కృషి చేసిన టేకులపల్లి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ మెరుగు శ్రీనివాస్ సేవలు ఎంతో అభినందనీయమని కాంప్లెక్స్ సెక్రటరీ బాణోత్ లక్ష్మా మరియు ఇతర ఉపాధ్యాయులు కొనియాడారు. బుధవారం టేకులపల్లిలో నిర్వహించిన మెరుగు శ్రీనివాస్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాణోత్ లక్ష్మా మాట్లాడుతూ,ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ అనేది తప్పనిసరి అని,అయితే తన సుదీర్ఘ ప్రయాణంలో వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో శ్రీనివాస్ పోషించిన పాత్ర మరవలేనిదని అన్నారు. పాఠశాల హెడ్ మాస్టర్లు వెంకట్రామ్,సుజాత,వెంకయ్య మాట్లాడుతూ..శ్రీనివాస్ బోధనా నైపుణ్యం, క్రమశిక్షణ,వృత్తి పట్ల ఆయనకున్న అంకితభావం తోటి ఉపాధ్యాయులందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. పాఠశాల విద్యా ప్రమాణాలు పెంచడంలో ఆయన చూపిన చొరవ ఎప్పటికీ గుర్తుండిపోతుందని వారు తెలిపారు. అనంతరం మెరుగు శ్రీనివాస్ మరియు వారి సతీమణిని ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించి,చిరు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయులు భూటసింగ్, వీరన్న,మంగిలాల్,రాంబాబు,రాజేష్,బలరామ్,సుజాత,వాళ్ళమ్మ,హత్తిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యత చాటుకున్న బాన్వి-ప్రహర్ష ఫౌండేషన్.. మురుట్ల విద్యార్థులకు అండ

**నమస్తేభారత్:టేకులపల్లి,ఏప్రిల్ 1**

**-మురుట్ల పాఠశాల విద్యార్థులకు ఎల్ఈడి టీవీ,ప్లేట్లు,గ్లాసుల పంపిణీ**
మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామ పంచాయతీ మురుట్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం కోసం బాన్వి-ప్రహర్ష ఫౌండేషన్ అభినందనీయమైన కార్యక్రమం చేపట్టింది. ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు రేష్మ ఆధ్వర్యంలో బుధవారం పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే ఉద్దేశంతో ఎల్ఈడి టీవీని,అలాగే పాఠశాలకు కావాల్సిన టేబుల్,కుర్చీలు,విద్యార్థులకు భోజన వసతి కోసం స్టీల్ ప్లేట్లు,గ్లాసులను అందజేయడం సంతోషకరమన్నారు. సామాజిక బాధ్యతతో స్పందిస్తున్న బాన్వి-ప్రహర్ష ఫౌండేషన్ సేవలు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు. ఈ పంపిణీ కార్యక్రమంలో బోడు ఎస్ఐ పి.శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ లు వాసం సువర్ణ,సురేష్,ఉపసర్పంచ్ లు రాఘవేంద్ర రావు,కోటి,కాంగ్రెస్ నాయకులు కేశెట్టి ఖాదర్
బ ా బ ు , వ ు ా డ



సంజయ్,తిరుపతి,రవి,సర్దార్,మధురెడ్డి,శివ,సంపత్,కుమార్,భూక్యా నరేందర్ మరియు బాన్వి-ప్రహర్ష ఫౌండేషన్ ప్రతినిధులు సంతోష్,షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కేరళంలో లెఫ్ట్ ఫ్రంట్ మీద నోరుపారేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి లెఫ్ట్ ఫ్రంట్ మీద నోరుపారే సుకున్నారు. సీపీఐ, సీపీఎం పార్టీల లెఫ్ట్ ఫ్రంట్ కు ఓటు వేస్తే నరేంద్ర మోదీకి వేసినట్టే అని రేవంత్ అన్నారు. కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్, నరేంద్ర మోదీకి నీడ లాంటి వాడు అని, వాళ్లిద్దరూ అన్నదమ్ముల లాంటివారు అని విచిత్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఖమ్మం వెలుగుమట్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి ఇళ్లు కూల్చిన అంశం మీద పినరయి విజయన్ ఇటీవల విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. దీంతో కక్ష పెంచుకున్న రేవంత్ రెడ్డి రెండు రోజుల కేరళ ప్రచారంలో భాగంగా ఇవాళ సీపీఐ, సీపీఎం లెఫ్ట్ ఫ్రంట్‌ను టార్గెట్ చేసి మాట్లాడాడు. సీపీఐతో తెలంగాణలో పొత్తు పెట్టుకుని ప్రభుత్వం నడుపుతున్నామన్న విషయం మర్చిపోయినట్లు నటిస్తున్న రేవంత్ రెడ్డి తీరు చూసి రాజకీయవర్గాల్లో విస్మయం వ్యక్తమవుతున్నది. అవకాశవాదానికి ఇది పరాకాష్ట అని పలువురి కామెంట్ చేస్తున్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

నమస్తే భారత్ :-తొర్రూరు



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని పాఠశాల.ప్రధానోపాధ్యాయురాలు శారదా దేవి అన్నారు.పట్టణ కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు రోజా-నర్సింగం దంపతుల పెళ్లి రోజు సందర్భంగా బుధవారం పాఠశాలలో 150 మంది విద్యార్థులకు బాగారా చికెన్ తో బోజనాలు పెట్టారు.ఈ సందర్భంగా విద్యార్థులు రోజా దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాఠశాల హెచ్ఎం శారదా దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం లభిస్తుందన్నారు.మా పాఠశాలలో ప్రతి ఒక్కరూ వారి ఆనందాలను విద్యార్థులతో పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విమలా దేవి,రాయలు,రేణుక, షేక్.దర్గా.హుస్సేన్,మమత,పల్లవి, సమ్మక, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

నమస్తే భారత్ :-తొర్రూరు



మండలంలోని వెలికట్ట గ్రామంలోని పాత ఎస్సీ కాలనీకి చెందిన వడ్లకొండ సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గ్రామానికి చెందిన యాదవ చైతన్య వేదిక జిల్లా అధ్యక్షుడు బత్తుల యాకయ్య బుధవారం బాధ్యత కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల సమయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాకయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్న పేదలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.పేద కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. గ్రామంలో ప్రతి పేద కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బందు రవి,వడ్లకొండ మల్లేష్, రామలింగం,ఐలయ్య ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఆటిజం అవగాహన దినోత్సవం

-- ఏప్రిల్ 2 సందర్భంగా ప్రత్యేక వ్యాసం

మాధుబాబు చికిలే
జాతీయ డైరెక్టర్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

ఆటిజం అవగాహన దినోత్సవం -- పరిచయం
ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2న ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ ఆటిజం అవగాహన దినోత్సవం"గా జరుపుకుంటారు. ఐక్యరాజ్యసమితి 2007లో ఈ దినాన్ని ప్రకటించింది. దీని ముఖ్య ఉద్దేశ్యం ఆటిజం ఉన్న వ్యక్తులపై అవగాహన పెంపొందించడం, వారిని సమాజంలో సమానంగా చేర్చుకోవడం. ?
ఆటిజం అనేది ఒక న్యూరో-డెవలప్‌మెంటల్ డిజార్డర్. ఇది పిల్లలలో చిన్న వయసులోనే కనిపిస్తుంది మరియు వారి కమ్యూనికేషన్, ప్రవర్తన, సామాజిక సంబంధాలపై ప్రభావం చూపుతుంది. ?
ఈ దినోత్సవం ప్రాముఖ్యత
ఈ రోజు కేవలం ఒక అవగాహన కార్యక్రమం కాదు -- ఇది ఒక సామాజిక ఉద్యమం.
ప్రాముఖ్యత:
ఆటిజం గురించి ప్రజల్లో అవగాహన పెంచుతుంది
అపోహలను తొలగిస్తుంది
ఆటిజం ఉన్న పిల్లల ప్రతిభను గుర్తిస్తుంది
సమాన అవకాశాలు, హక్కుల కోసం ప్రభుత్వాలను చైతన్యపరుస్తుంది
"అవగాహన ? అంగీకారం ? సమానత్వం" అనే మార్గాన్ని చూపిస్తుంది ?

ఆటిజం లక్షణాలు ఎలా గుర్తించాలి?
పిల్లల్లో చిన్న వయసులోనే కొన్ని సంకేతాలు కనిపిస్తాయి:
ప్రాథమిక లక్షణాలు:
మాట్లాడటంలో ఆలస్యం
కళ్లలోకి చూడకుండా మాట్లాడటం
పేరుపిలిచినా స్పందించకపోవడం
ఒకే పనిని పదే పదే చేయడం
ఇతర పిల్లలతో కలవకపోవడం
భావోద్వేగాలను వ్యక్తపరచలేకపోవడం
సాధారణంగా 1.5--3 సంవత్సరాల మధ్య ఈ లక్షణాలు కనిపిస్తాయి. ముందుగానే గుర్తిస్తే మెరుగైన చికిత్స సాధ్యమవుతుంది. ?

ఆటిజం ఉన్న పిల్లలను ఎలా చూసుకోవాలి?
తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీసుకోవాల్సిన చర్యలు:
త్వరిత నిర్ధారణ,
చిన్న వయసులోనే గుర్తించడం అత్యంత ముఖ్యము
థెరపీ ఒ శిక్షణ:
స్పీచ్ థెరపీ
బిహేవియరల్ థెరపీ
ఆక్యుపేషనల్ థెరపీ
ప్రేమ ఒ సహనం:
వీరికి ఎక్కువ సహనం అవసరం
స్పెషల్ ఎడ్యుకేషన్:
ప్రత్యేక పాఠశాలలు లేదా ఇన్‌క్లూజివ్ విద్య
దైనందిన శిక్షణ:
విజువల్ షెడ్యూల్స్
రొటీన్ ఫాలో అవడం
తల్లిదండ్రుల శిక్షణ:
కుటుంబ సభ్యుల పాత్ర కీలకం..
ప్రభుత్వ విధానాలు ఒ చట్టాలు (భారతదేశం)
భారతదేశంలో ఆటిజం ఉన్నవారికి అనేక చట్టాలు, పథకాలు ఉన్నాయి:
రాైట్స్ ఆఫ్ 2016 దివ్యాంగుల సంక్షేమ చట్టం
ఆటిజాన్ని ఒక వికలాంగతగా గుర్తింపు
నేషనల్ ట్రస్ట్ యాక్ట్ 1999
ఆటిజం, మెంటల్ రిటార్డేషన్ వంటి సమస్యలతో ఉన్నవారికి సంరక్షణ
సర్వ శిక్ష అభియాన్
ప్రత్యేక పిల్లలకు విద్య
(యూనిక్ దిజెబిలిటీ ఐడి )
ప్రభుత్వ ప్రయోజనాలు పొందేందుకు
డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్స్
పిల్లల స్క్రీనింగ్, చికిత్స
బాధ్యత గల సంస్థలు
మహిళా ఒ శిశు సంక్షేమ శాఖ
ఆరోగ్య శాఖ
విద్యాశాఖ
నేషనల్ ట్రస్ట్
నింహాన్స్ (మానసిక ఆరోగ్య సంస్థ)
జిల్లా ఆసుపత్రులు, శిశు సంక్షేమ కేంద్రాలు
సోషల్ మీడియా ప్రభావం
సోషల్ మీడియా ఈ కాలంలో పిల్లలపై ప్రభావం చూపుతోంది:
ప్రతికూల ప్రభావాలు:
స్క్రీన్ టైమ్ పెరగడం ? కమ్యూనికేషన్ తగ్గడం
ఒంటరితనం
ప్రవర్తనలో మార్పులు
ఫేక్ సమాచారంతో అపోహలు
ధనాత్మక ప్రభావాలు:
అవగాహన పెరుగుతుంది
థెరపీ సమాచారం అందుబాటులోకి వస్తుంది
సపోర్ట్ గ్రూప్స్
అయితే, అధిక వినియోగం ఆటిజం లక్షణాలను మరింత తీవ్రమయ్యేలా చేయవచ్చు.
సమాజం చేయాల్సిన బాధ్యత
ఆటిజం ఉన్న పిల్లలను "వేరే వాళ్లు"గా కాకుండా "మన వాళ్లు"గా చూడాలి
పాఠశాలల్లో ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్
ఉద్యోగాల్లో అవకాశాలు
పబ్లిక్ స్పేస్‌లను "ఆటిజం ఫ్రెండ్లీ"గా మార్చాలి
ఆటిజం ఒక వ్యాధి కాదు -- అది ఒక భిన్నమైన ఆలోచనా విధానం.
ప్రతి ఆటిజం ఉన్న పిల్లలో ఒక ప్రత్యేక ప్రతిభ ఉంటుంది.
ఈ అంతర్జాతీయ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా మనం తీసుకోవాల్సిన ప్రతిజ్ఞ:
"అవగాహన పెంచుదాం -- అంగీకారం కల్పిద్దాం -- సమానత్వం సాధిద్దాం"



మాధుబాబు చికిలే
జాతీయ డైరెక్టర్
వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్.

## తమిళనాడు టూర్ వెళ్లొద్దామా..తక్కువ ధరలో..



తమిళనాడు:తమిళనాడులో ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. ప్రకృతి రమణీయమైన ప్రాంతా లతోపాటు ఆధ్యాత్మిక ప్రాంతాలకు నెలవుగా తమిళనాడు ఉంది. తమిళనాడులో ప్రాచీ నమైన ఆలయాలు చాలానే ఉన్నాయి. అరు ణాచలం, రామేశ్వరం, మధురై, తంజావూరు, చిదంబరం లాంటి ప్రధాన క్షేత్రాలను చుట్టేసి రావొచ్చు. భక్తుల కోసం తక్కువ ధరకే ఇండియన్ రైల్వేస్? క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్? అద్భుతమైన ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. మరికొన్ని రోజుల్లో వేసవి సెలవులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఫ్యామిలీతో కలిసి ఈ టూర్ ను ఆస్వాదించవచ్చు.తమిళనాడులోని ప్రముఖ పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు వీలుగా ఐఆర్సీటీసీ దివ్య దక్షిణ యాత్ర పేరుతో ఓ ప్రత్యేకమైన టూర్ ప్యాకేజీని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ టూర్ మొత్తం ఏడు రాత్రులు, ఎనిమిది పగళ్లు ఉంటుంది. ఈ ప్యాకేజీలో భాగంగా అరుణాచలం, రామే శ్వరం, చిదంబరం, మధురై, తంజావూర్ ప్రాం తాలను సందర్శించే అవకాశం ఉంది. టూర్ లో భాగంగా రైలు సికింద్రాబాద్ నుంచి ప్రార ంభం అవుతుంది. అక్కడి నుంచి జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మ ం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణుగుంట మీదుగా వెళు _ంది. ఈ స్టేషన్లలో ఎక్కడైనా ప్రయాణికులు రైలు ఎక్కొచ్చు. ఇక ప్రస్తుతం ఈ టూర్? మే 24వ తేదీన అందుబాటులో ఉంది.
ఐఆర్సీటీసీ టూర్ లో భాగంగా తొలిరోజు సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 12 గంట లకు భారత్ గౌరవ్ టూరిస్టు రైలు బయ ల్దేరుతుంది. ఆ రాత్రి ప్రయాణం సాగుతుంది. రెండో రోజు ఉదయం 9 గంటలకు అరు ణాచలానికి చేరుకుంటారు. అరుణాచలం ఆల యం దర్శనం చేసుకుంటారు. రాత్రికి రామే శ్వరం బయల్దేరుతారు. రామేశ్వరం దర్శనం అనంతరం మధురైకు వెళ్తారు. మధురై దర్శనం తర్వాత అక్కడినుంచి కన్యాకుమారికి స్టార్ట్ అవుతారు. కన్యాకుమారిలో పర్యాటక ప్రాంతాలను సందర్శించిన తర్వాత తిరు చిరాపల్లికి చేరుకుంటారు. అక్కడే రాత్రి బస ఉంటుంది.ఇక ఏడోరోజు తిరుచిరాపల్లి నుంచి చిదంబరానికి బయల్దేరుతారు. చిదంబరంలో నటరాజస్వామి దర్శనం అనంతరం అక్కడే సికింద్రాబాద్ కు రైలు రాత్రి 8 గంటలకు స్టార్ట్


## పులుల గర్జనతో గ్రీన్ తెలంగాణ నల్లమల అడవుల్లో అరుదైన రికార్డ్

హైదరాబాద్ :పచ్చదనం అంటే కేవలం చెట్లు కాదు.. పర్యావరణ భద్రత, జీవ వైవిధ్యం, భవిష్యత్ తరాలకు భరోసా. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దక్షిణ భారతదేశంలో ముందంజలో నిలుస్తోంది. రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో 24.69 శాతం అడవులు ఉండగా, ఇది జాతీయ సగటు 23.59 శాతం కంటే ఎక్కువగా ఉండటం విశేషం. సామాజిక, ఆర్థిక సర్వేలో ప్రభుత్వం వెల డించిన ఈ గణాంకాలు, రాష్ట్రం పచ దనంపై చూపుతున్న దృష్టిని స్పష్టంగా చూపి స్తున్నాయి.
అడవుల విస్తీర్ణం పెరుగుదలతో పాటు, వన్యప్రాణుల సంరక్షణలోనూ రాష్ట్రం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ముఖ్యంగా నల్లమల అడవుల్లోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో పెద్దపులుల సంఖ్య పెరగడం ఆశాజనకంగా మారింది. 2018లో కేవలం 12గా ఉన్న పులుల సంఖ్య, 2026 నాటికి 42కి చేరడం వన్యప్రాణి సంరక్షణ చర్యల ఫలితంగా భావిస్తున్నారు.
రాష్ట్ర ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రధాన ఆయుధంగా ఉపయోగిస్తూ అడవుల విస్తీ ర్ణాన్ని 33 శాతానికి పెంచే లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఈ క్రమంలో 2024-25లో 19.03 కోట్లు, 2025-26లో 15.73 కోట్ల మొక్కలను నాటింది. దీంతో రాష్ట్రంలోని మొత్తం అటవీ విస్తీర్ణం 27,688 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. ఇది రాష్ట్ర భూభా గంలో 24.69 శాతంగా నమోదైంది.తెలంగాణ ప్రత్యేక స్థానం..జీవ వైవిధ్యం పరంగా కూడా తెలంగాణ ప్రత్యేక స్థానాన్ని సంపాదించింది. రాష్ట్రంలో మొత్తం 2,939 వృక్ష, మొక్కల జాతులు, 365 పక్షి జాతులు నమోదయ్యాయి. అదనంగా, కవ్వాల్ టైగర్ రిజర్వ్‌లో పులులు, చిరుతల ఉనికి కూడా రాష్ట్రంలో వన్యప్రాణి సంరక్షణకు ఉన్న ప్రాముఖ్యతను సూచిస్తోంది.



జిల్లాల వారీగా అటవీ విస్తీర్ణాన్ని పరిశీలిస్తే నాగర్‌కర్నూల్ జిల్లా 35.81 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, నిర్మల్ (29.83), ఆదిలాబాద్ (29.51), మహబూబాబాద్ (26.49) జిల్లాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. మరోవైపు హైదరాబాద్ (10.99), నల్గొండ (9.57), సూర్యాపేట (4.67), కరీంనగర్ (2.29) వంటి జిల్లాల్లో అటవీ విస్తీర్ణం తక్కు వగా ఉండటం గమనార్హం.
మొత్తానికి, పచ్చదనాన్ని పెంపొందించడంలో తెలంగాణ తీసుకుంటున్న చర్యలు ఫలితాన్ని స్తున్నాయి. వనమహోత్సవం వంటి కార్యక్రమాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు కలిసి రాష్ట్రాన్ని పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలబెడుతున్నాయి. ఇదే దిశలో ప్రయత్నాలు కొనసాగితే,
33 శాతం అటవీ లక్ష్యం
కూడా సాధ్యమేనని
నిపుణులు భావిస్తున్నారు.

## రిఫైన్డ్ ఆయిల్, చక్కెర తినకండి.. కరీంనగర్ వైద్యుడి భావోద్వేగ సందేశం..



కరీంనగర్ : ప్రజలు ఆరోగ్యానికి హానిచేసే ఆహార పదార్థాల జోలికి వెళ్లకూడదని కరీం నగర్ జిల్లాకు చెందిన ఓ వైద్యుడు కోరారు. జనం ఎంత చెప్పినా తమ అనారోగ్యకర ఆహా రపు అలవాట్లను మార్చుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇప్పటికైనా నా మాట వినండి. రిఫైన్డ్ ఆయిల్, చక్కెర జోలికి వెళ్లకండి. వాటి వల్ల క్యాన్సర్ సహా పలు ప్రాణాంతక వ్యాధుల బారినపడాల్సి వస్తుంది' అని తన దగ్గరికి వచ్చిన రోగులను భావోద్వేగంతో ఆయన వేడుకున్నాడు. ఈ సందేశానికి సంబ ంధించిన వీడియో ఇప్పుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.రిఫైన్డ్ ఆయిల్, చక్కెర లాంటివి తిని ఆరోగ్యాలను పాడుచేసుకోవద్దని ఆ వీడియోలో వైద్యుడు వేడుకున్నారు. గానుగ నూనెను మాత్రమే వాడాలని సూచించారు. పిల్లలను మనం ఎంతో ప్రేమగా పెంచుకుంటామని, వాళ్లకు కూడా ఆరోగ్యాలను చెగగొట్టే చిప్స్, చాక్లెట్స్ లాంటివి తినిపించకూడదని చెప్పారు. బయటి ఆహార పదార్థాలను తినకూడదని, అవి ఆరోగ్యాలను పాడుచేస్తాయని అన్నారు. ఇం ట్లోని వంటచేసుకుని తినాలని సూచించారు. కాగా ఈ వీడియో చూసిన అయ్యారు.

## అసెంబ్లీలో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మాట్లాడారా.. కల్వకుంట్ల సంజయ్ ఆగ్రహం



హైదరాబాద్ :మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అవినీతిని బయటపెడితే ప్రభుత్వం స్పందించడం లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వం కుట్ల సంజయ్ మండిపడ్డారు. మైనింగ్‌పై జరుగుతున్న అవినీతిపై హౌస్ కమిటీ వేయాలని డిమాండ్ చేశారు. సభాసంఘం వేయాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిమా ండ్ చేసిందని గుర్తుచేశారు. హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో కల్వకుంట్ల సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. నిజమైన నాయకులంటే పార్టీ లైన్‌లో ఉండాలి.. కానీ పార్టీ మారిన మనిషిని మీ భుజాల మీద ఎత్తుకు ంటున్నారని మండిపడ్డారు..తెలంగాణ పర్యా టకంతోటి శాసనసభ్యుడిని తిట్టేందుకు మంత్ర తులకు మైక్‌లు ఇచ్చారని అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మంత్రులు ఒక్కరైనా సబ్జెక్ట్ మా ట్లాడారా అని ప్రశ్నించారు. స్వర్ణకారుల కష్టాల గురించి ఒక్కరైనా మాట్లాడారా అని అడిగారు. అవినీతి మంత్రిని, పార్టీ మారిన వ్యక్తిని వెను కేసుకొచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయితే మా వెనుకాల కూర్చోవాలి కదా అని ప్రశ్నించారు. కడియం శ్రీహరి వంటి నాయ కుడి మీరు చేశారు.

## వేసవి సెలవుల షెడ్యూల్ లో కీలక మార్పులు, తాజా ఉత్తర్వులు

హైదరాబాద్ :వేసవి సెలవుల పైన ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. ప్రస్తుత విద్యా సంవత్సరంలో పరీక్షలు చివరి దశకు చేరుకున్నాయి. పదో తరగతి పరీక్షలు పూర్తవుతున్నాయి. అటు ఇంటర్ వాల్యుయేషన్ పూర్తి చేసారు. ఈ నెల మూడో వారంలో ఫలితాల విడుదలకు కసరత్తు చేస్తున్నారు. ఈ రోజు నుంచి ఇంటర్ కాలే జీలు ప్రారంభం అవుతున్నాయి. ఇక.. వేసవి సెలవుల్లో కొద్ది రోజులుగా కొనసాగుతున్న సస్పెన్స్ కు తెర దించుతూ షెడ్యూల్ ను ఫిక్స్ చేసారు.వేసవి తీవ్రత పెరుగుతోంది. పరీక్షలు చివరి దశకు చేరాయి. ఈ నెల నాలుగో వారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కాను న్నాయి. ఈ లోగానే పదో తరగతి.. ఇం టర్ పరీక్షల ఫలితాల ప్రకటన దిశ గా కస రత్తు వేగవంగం చేసారు. ఇక.. వేసవి సెల వుల పైన తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ అందించింది. 2025-26 విద్యా సంవ త్సరానికి సంబంధించి వేసవి సెలవుల షెడ్యూ ల్‌ను అధికారికంగా ఖరారు చేసింది.
ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని విద్యా ర్థులకు ముందుగానే సెలవులను ప్రకటి ంచింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. దీంతో విద్యార్థులకు ఏకంగా 48 రోజుల పాటు సెలవులు లభించనున్నాయి. వేసవి సెలవుల అనంతరం 2026-27 విద్యా సంవత్సరానికి గానూ పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభం కానున్నాయి.అదే విధంగా 2026-27 విద్యా సంవత్సరం వార్షిక అకడమిక్ క్యాలెండర్ ను ఖరారు చేసారు. జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న విద్యా సంవత్సరం నుంచి ఈ సారి



విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మరింత విస్తరించాలని నిర్ణయించింది. కాగా.. సెలవుల పైన స్పష్టత రావటంతో అటు విద్యార్థులు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు వేసవి ప్రయాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.ఇక, సెలవుల కంటే ముందే సిలబస్ పూర్తి చేయడంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే, అవసరమైతే వారానికి ఒకసారి అద నపు తరగతులు నిర్వహించి విద్యా ప్రణాళికను సజావుగా పూర్తి సూచించింది.

# అమరావతి బిల్లు పై పార్లమెంట్ లో వైసీపీ బిగ్ ట్విస్ట్



**అమరావతి:** అమరావతి కేంద్రంగా ఢిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. అమదరావతికి చట్ట బద్దత కల్పిస్తూ పార్ల మెంట్ లో కేంద్రం బిల్లు ప్రతిపా దించింది. లోక్ సభలో చర్చ కోసం రెండు గంటల సమయం ఇచ్చారు. కాంగ్రెస్.. సమాజ్ వాదీ ఈ బిల్లుకు మద్దతు ప్రకటించాయి. వైసీపీ ఈ బిల్లు పైన తమ విధానం స్పష్టం చేసింది. అమరావతికి తాము వ్యతిరేకం కాదని చెబుతూనే... ఈ తరహా బిల్లులో కొన్ని అభ్యం తరాలను లేవనెత్తింది. అమరావతి రైతులకు ఇచ్చిన హామీల అమలు... ఖర్చు.. నిధుల పైన ప్రశ్నించారు. ఈ మేరకు లోక్ సభ నుం చి వాకౌట్ చేసింది.పార్లమెంట్ లో అమ రావతికి చట్ట బద్దత కల్పించే బిల్లు పైన చర్చ జరుగుతోంది. వైసీపీ లోక్ సభ పక్ష నేత మిథున్ రెడ్డి తమ పార్టీ వైఖరి స్పష్టం చేసారు. అమరావతిలో రైతులను భూములు సమీక రించిన సమయంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదని ప్రశ్నించారు. అమరావతికి కావాల్సిన నిధుల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసారు. అమరావతిలో అవినీతి జరుగుతోందని.. కొందరు కాంట్రాక్టర్లకు అవీతినికి చిరునామా గా మారుతోందని విమర్శించారు. అసలు అమరావతి ఎప్పుడు పూర్తవుతుంది.. ఎంత ఖర్చు చేస్తారు.. ఎక్కడ నుంచి నిధులు తీసుకొస్తారనేది స్పష్టత లేదని మిథున్ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రతిపా దిస్తున్న బిల్లు స్వరూపం సరికాదని.. అమ రావతికి వ్యతిరేకం కాదని చెబుతూనే.. ఈ బిల్లును యధాతథంగా ఆమోదించేందుకు తాము సిద్దంగా లేమని స్పష్టం చేసారు. ఆ సమయంలో సభ నుంచి వాకౌట్ చేసారు.

బిల్లు స్వరూపం పైన మిథున్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేసారు. అమరావతికి వ్యతిరేకం కాదని చెబు తూనే.. ఈ బిల్లుతో ప్రజలకు ప్రయోజనం లేదని చెప్పారు. ఈ చట్ట సవరణ బిల్లుతో ఏపీకి ఏం ప్రరయోజనం ఉందో చెప్పాలని డిమాండ్ చేసారు. రైతులకు భూ ములకు బదులుగా ప్లాట్లు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం.. ఇప్పటి వరకు వాటిని పంపిణీ చేయలేదని చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు అమరావతిలో కేవలం రూ 5 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసారని చెప్పారు. రైతులకు ఎప్పుడు ప్లాట్లు కేటాయిస్తారో చెప్పాలని డిమాండ్ చేసారు. రైతులు తమ భూముల కోసం ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వివరి ంచా రు. ఏపీ అప్పుల్లో ఉందని.. ఈ పరి స్థితుల్లో అమరావతిలో చేసే ఖర్చు.. సెల్ఫ్ పె నాన్స్ ప్రాజెక్టుగా చెబుతున్న ప్రభుత్వం.. ఈ నిధుల సమీకరణ కోరారు.

# రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమ రావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. బుధవారం పార్లమెంట్ సమావేశంలో బిల్లుపై దాదాపు రెండు గంటల పాటు చర్చ జరిగింది.కూటమికి చెందిన టీడీపీ, బీజేపీ, జనసేన సభ్యులతో పాటు వైసీపీ సభ్యులు మినహా ఇతర పార్టీలకు చెందిన సభ్యులు మద్దతు పలికా రు. దీంతో అత్యధిక సభ్యుల మద్దతు ప్రకారం చైర్మన్ ఆమోదం తెలుపడంతో సభ్యులు హర్ష ధ్వనాలు వ్యక్తం చేశారు. గురువారం రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టనున్నారు.

ఈ సందర్భంగా వైసీపీ సభ్యులు ఈ తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ప్రస్తుత



స్థితిలో ఉన్న బిల్లుకు తాము వ్యతిరేకమని వైసీసీ పార్లమెంట్ సభ్యుడు మిథున్‌రెడ్డితెలిపారు. రాజ ధానిని ఎప్పటివరకు నిర్మిస్తారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పడం లేదని పేర్కొన్నారు.

# కారు ఇంజిన్‌లో చెలరేగిన మంటలు.. తృటిలో తప్పించుకున్న ప్రయాణికులు..




**తిరుపతి జిల్లా:** చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్ రోడ్డులో పలువురు ప్రయా ణికులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. రన్నింగ్ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో వారంతా పరుగులు పెట్టారు. డ్రైవర్ అప్రమత్తతో ప్రాణాలు దక్కించు కున్నారు. తిరుపతి నుంచి పీలేరుకు కొంత మంది కారులో ప్రయాణిస్తున్నారు. చంద్రగిరి మండలం భాకరాపేట ఘాట్ రోడ్డు వద్దకు రాగానే కారు ఇంజిన్ నుంచి ఒక్కసారిగా పొగ రావడాన్ని డ్రైవర్ గమనించాడు. ప్రమాదం జరిగే అవకాశం ఉందన్న అనుమానంతో వెంటనే వాహనాన్ని ఆపేశాడు.కారులో ప్రయాణిస్తున్న వారిని అప్రమత్తం చేశాడు. వారంతా కారు నుంచి బయటకు దిగి పరుగులు తీశారు. క్షణాల్లోనే వాహనంలో మంటలు చెలరేగాయి. కారు మట్నత్తం పూర్తిగా దగ్ధమైంది. ఇది చూసిన ప్రయాణికులు తృటిలో ప్రాణాలు తీసుకున్నారు.

# అన్నతో లవ్.. మందలించినందుకు మైనర్ బాలిక ఏం చేసిందంటే

**అమరావతి:తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి జిల్లాలో చోటు చేసుకున్న ఒక విషాద ఘటన స్థానికంగా కల కలం రేపింది. మొదట ఇది సోషల్ మీడి యా రీల్స్ చిత్రీకరణ సమయంలో జరిగిన ప్రమా దమని భావించినా.. అనంతర విచారణలో మరో కోణం బయటపడింది. పెద్దమ్మ కొడు కుతోనే ఓ యువతి ప్రేమలో పడి అతడినే పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకుంది. అయితే విషయం తెలిసిన తల్లి.. అన్నయ్యతో ప్రేమ ఏంటని కుమార్తెపై మండిపడింది. దీంతో మనస్థాపానికి గురై భవనంపై నుంచి దూకి యువతి సూసైడ్ చేసుకోవడం తీవ్ర విషాదం నింపుతోంది. అసలేం జరిగిందంటే..స్థానిక రాజారెడ్డి కాలనీలో నివసిస్తున్న ఒక కుటుం బానికి చెందిన 13 ఏళ్ల బాలిక ఈ ఘటనలో మృతిచెందింది. నేపాల్‌కు చెందిన ధను బహదూర్ దంపతులు జీవనోపాధి కోసం ఇక్క డికి వలస వచ్చి ఒక అపార్ట్‌మెంట్‌లో వాచ్ మెన్‌గా పనిచేస్తూ అక్కడే నివసిస్తున్నారు. వారి కుమార్తె సోషల్ మీడియా రీల్స్ చేయడంపై ఆసక్తి పెంచుకుంది. కానీ అనూహ్యంగా బాలిక కనిపించకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెతుకుతూ అపార్ట్‌మెంట్ పై అంతస్తుకు వెళ్లగా.. కింద పడిపోయిన దృశ్యం గమనించి షాక్‌కు గురయ్యారు. కళ్లముందే బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులను చూసి స్థానికులు సైతం కంటతడి పెడుతున్నారు.

అయితే ప్రారంభంలో బాలిక అపార్ట్‌మెంట్ ఐదో అంతస్తులో రీల్స్ చిత్రీకరిస్తుండగా ప్రమా



దవశాత్తు కింద పడిపోయిందని భావించారు. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. అనంతరం పోలీసులు లోతుగా విచారణ జరపగా, కుటుంబంలో జరిగిన గొడవ ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని అనుమానం వ్యక్తమైంది. బాలిక తన పెద్దమ్మ కొడుకుతో సన్నిహితంగా ఉండటం, అతడినే పెళ్లి చేసుకోవాలని కోరుకోవడం కుటుంబంలో వివాదానికి దారితీసినట్లు సమాచారం.దాంతో తల్లి తీవ్రంగా మందలించడంతో బాలిక భావోద్వేగానికి లోనైనట్లు తెలుస్తోంది. ఆవేశంలో తీసుకున్న తప్పుడు నిర్ణయం ఆమె ప్రాణాన్ని బలిగొంది. దీంతో మొదట అనువ ానంగా కనిపించిన ఈ ఘటన, అనంతరం ఆత్మహత్యగా పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. ఒకవైపు సోషల్ మీడియా ప్రభావం.. మరోవైపు చిన్న వయసులోనే బయటపడుతుంది.

# పేద, మధ్యతరగతి ప్రజలకు బిగ్ షాక్.. ఎన్టీఆర్ వైద్య సేవలు బంద్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో పేదలకు కొండంత అండగా నిలిచిన ఎన్టీఆర్ వైద్య సేవలు (ఆరోగ్యశ్రీ) సేవ లు నిలిచిపోవడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. నేటి నుంచి నెట్‌వర్క్ ఆసుపత్రులు సేవలను నిలిపి యడంతో.. లక్షలాది పేద, మధ్యతరగతి ప్రజలు వైద్యం కోసం ఆందోళన చెందు తున్నా రు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆసుపత్రుల యాజమాన్యాలు సమ్మె బాట పట్టడం పరిస్థితిని మరింత విషమంగా మార్చి ంది.గత కొన్ని నెలలుగా పేరుకుపోయిన బకా యిలే ఈ సంక్షో భానికి ప్రధాన కారణమని ఆసు పత్రుల సం ఘాలు చెబుతున్నాయి. ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు రూ.2,500 కోట్ల నుంచి రూ.3,000 కోట్లకు చేరుకున్నాయని.. చెల్లింపులపై ఎలాంటి స్పష్టమైన రోడ్‌మ్యాప్ లేకపోవడం వల్ల చిన్న, మధ్య తరహా ఆసుపత్రులు తీవ్ర ఆర్థిక




ఇబ్బందుల్లోకి వెళ్లా యని యాజమాన్యాలు ఆవేదన వ్యక్తం చేస్తు న్నాయి. నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు, ఔషధాల ధరలు పెరుగుతున్న సమయంలో బిల్లులు రాకపోవ డం ఆసుపత్రుల మనుగడకే ముప్పుగా మా ఠదని చెబుతున్నారు.హైకోర్టు ఉత్త ర్వుల ప్రకారం ప్యాకేజీలను సవరిం చక ుండా కొత్త విధానాన్ని అమలు చేయడం తగ దని ఆసుపత్రులు పేర్కొంటున్నాయి. వెంటనే రూ.3,000 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అను గుణంగా ప్యాకేజీ ధరలను పునఃసమీక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం స్పందిం చకపోవడంతో ఏప్రిల్ 1 నుంచి సేవలను నిలిపివేస్తామని వారం ముందే అల్టిమేటం ఇచ్చినా, చర్చలు జరపకపోవడం పై తీవ్ర అసం తృప్తి వ్యక్తమవుతోంది.ఇక మరోవైపు ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తున్న యూనివర్సల్ హెల్త్ కవరేజ్ విధానంపై కూడా ఆసుపత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 2017 నాటి పాత ప్యాకేజీ ధరలనే ప్రామాణికంగా తీసుకుని ఇన్సూరెన్స్ మోడల్‌లో చెల్లింపులు చేస్తామనడం అన్యాయమని డాక్టర్ విజయ్ కు మార్ పేర్కొన్నారు. ప్రస్తుతం పెరిగిన ఖర్చుల దృ ష్ట్యా పాత రేట్లతో చేశారు.

# తిరుమలకు వెళ్లే భక్తులకు టీటీడీ ముఖ్య గమనిక

**తిరుమల:** ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీలో మార్పు లేదు. తాకిడి కొనసాగుతోంది. సోమ వారం 70,044 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వారిలో 27,241 మంది తలనీలాలను సమర్పిం చుకుం టోన్నా రు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 20 కంపార్టుమెంట్లు భక్తు లతో నిండిపోతున్నాయి. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి 8 నుంచి 10 గంటల కొద్దీ సమయం పట్టింది. ఆ ఒక్కరోజే హుండీ ద్వారా 5.08 కోట్ల రూపాయల కానుకలు తిరు మల తిరుపతి దేవస్థానానికి అందా యి. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని టీటీడీ మొదటి ఘాట్ రోడ్డు మరమ్మతు పనులు చేపట్టింది. తిరుమల నుండి తిరుపతి వెళ్ళే కనుమ దారిలో



బీటీ రోడ్డు మరమ్మతు పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాహన దారులు మరింత అప్రమత్తంగా వాహనాలను నడపాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. శ్రీవారి భక్తు లకు అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దే శంతో ఘాట్ రోడ్డును మూసివేయకుండా నిర్దే శించిన సమయంలో మరమ్మతు పనులను పూర్తి చేసేందుకు టీటీడీ చర్యలు చేపట్టింది. భక్తులు తమ తిరుమల ప్రయాణాన్ని తదను గుణంగా మార్చుకోవాలని సూచించింది. కనీసం గంట ముందుగా తమ ప్రయాణాన్ని ప్రారం భించాలని టీటీడీ కోరుతోంది. మరమ్మ తుల కారణంగా వాహనదారులు నెమ్మదిగా అక్కడక్కడా కొద్ది సేపు ఆగుతూ ప్రయా ణించాల్సి ఉంటుందని తెలిపింది. అక్కడక్కడ ఆగాల్సి రావడం వల్ల ప్రయాణంలో జాప్యం ఏర్పడుతుందని, అందుకే ముందుగానే తమ ప్రయాణాన్ని ప్రారంభించాలని సూచిం చింది.ఈ నేపథ్యంలో తిరుమల నుండి రేణిగుంట విమానాశ్రయం, తిరుపతి రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్లకు వెళ్ళే భక్తులు ముందస్తుగా ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవాలని టీటీడీ సూచిస్తోంది.

# పాల ధరలు భారీగా పెంపు, ఒకే సారి కొత్త రేట్లు ఇలా

**అమరావతి:** సామాన్యుల పైన మరో భారం పడుతోంది. ఇప్పటికే యుద్దం కారణంగా వంట గ్యాస్ ధరలు భారీగా పెరిగాయి. పెట్రో ఉత్పత్తుల కొరత నిత్యావసరాల పైన పడింది. అటు సిమెంట్.. ఇనుము ధరలు పెరిగాయి. గ్యాస్ కష్టాలతో పలు హోటళ్లు ఆహార పదార్థాల ధరలు పెంచేసాయి. అటు వంట గ్యాస్ సరఫరాకు సమస్య లేదని చెబుతున్నా.. బుకింగ్ – డెలివరీ లో మాత్రం ఇబ్బందులు తప్పటం లేదు. ఇదే సమయంలో రెండు ప్ర ముఖ పాల ఉత్పత్తుల సంస్థలు పాల ధరలను పెంచాయి. కొత్త ధరలు ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చాయి.వరుసగా పెరుగు తున్న ధరలతో సతమతం అవుతున్న సామాన్యుడి పైన మరో భారం పడింది. పాల ధరలు పెరిగాయి. విజయ, సంగం డెయిరీ పాల ప్యాకెట్ల ధరలు పెరిగాయి. లీటరు మీద రూ.2 పెంచుతున్నట్లు కృష్ణా మిల్క్ యూనియన్ ప్రకటించింది. పాల ధరల పెంపుకు సంబంధించి కొన్ని రోజుల క్రితమే కృష్ణా మిల్క్ యూనియన్ సర్వ సభ్య సమావేశం నిర్వహించి.. నిర్ణయం తీసుకుంది. ఈమేరకు మార్కెట్ లో విజయ, సంగం డెయిరీ పాల ధరలు పెరిగాయి.పెరిగిన ధరలు నేటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి రానుం డగా.. కృష్ణ, ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల్లో మా త్రం ఏప్రిల్ 4 నుంచి అమల్లోకి వస్తా యిని.. అలానే నెలవారీ పాల కార్డు మీద పాలు కొనుగోలు చేసేవారికి కూడా ఏప్రిల్ 9 వరకు పాత ధరలే అమల్లో ఉంటాయని.. ఆ తర్వాత నుంచి కొత్త ధరలు వర్తిస్తాయని కృష్ణా మిల్క్ యూనియన్ ప్రకటించింది. పాల సేకరణ, ప్యాకింగ్ సామగ్రి, ఇతరాత్ర ఖర్చులు పెరిగా యని.. అందుకే పాల ధరను పెంచుతూ నిర్ణ యం




తీసుకున్నట్లు వెల్లడించారు.కాగా, తాజా నిర్ణయం మేరకు ప్రస్తుతం ఉన్న ధరకు లీటరు మీదర రూ.2, అర లీటర్ పాలకు రూ.1 చొప్పున పెంచినట్లు వెల్లడించారు. స్టాండర్డ్ పాల ధర రూ.62 నుంచి 64, టోన్డ్ పాల ధర రూ.58 నుంచి 60, డబుల్ టోన్డ్ రూ.54 నుంచి 56 పెంచారు. అలాగే హోమోజినైజ్డ్ ఫుల్ క్రీమ్ మిల్క్ లీటరు రూ.68 నుంచి 72, టీ మేట్ రూ.68 నుంచి 70 పెరగనుంది. ఆవుపాలు లీటరు రూ.54 నుంచి 56, టోన్డ్ మిల్క్ పెరుగు ప్యాకెట్(450 గ్రాములు) రూ.32 నుంచి 33 పెంచారు.

సంగం డెయిరీ పాల సేకరణ ధరను పెంచింది. గుంటూరు జిల్లాలో గేదె పాలకు రూ.840 కిలో వెన్నకు, ఆవుపాలకు రూ.310 కిలో ఘన పదార్థాలకు చెల్లించనున్నట్లు వెల్లడించారు. ఉభయ గోదావరి జిల్లాల్లో గేదె పాలకు రూ.830, ఆవుపాలకు రూ.301.. నెల్లూరు జిల్లాలో గేదె పాలకు రూ.820, ఆవుపాలకు రూ.301.. ప్రకాశం జిల్లాలో కేంద్రాలు, డెయిరీ ఫారాల వారికి గేదె పాలకు రూ.840, వెండార్ పాయింట్లకు రూ.820, ఆవుపాలకు రూ.310 కిలో ఘన పదార్థాలకు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

# టీడీపీ హైకమాండ్ సీరియస్.. స్పందించిన ఎమ్మెల్యే




**అమరావతి, ఏప్రిల్ 01:** పల్నాడు ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ సిహెచ్.అరవిందబాబు వ్యవహారం తీరుపై టీడీపీ హైకమాండ్ సీరియస్ అయ్యింది. ఈ వ్యవహారంపై లిఖిత పూర్వక వివరణ ఇవ్వాలంటూ ఎమ్మెల్యే అరవిందబాబుకు ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ మేరకు బుధవారం నరస రావుపేట ఎమ్మెల్యేకు పల్లా శ్రీనివాసరావు ఫోన్ చేసి ఆదేశించారు. మంగళవారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట ఎస్పీ కార్యాలయంలో చదలవాడ అరవిందబాబు వ్యవహరించిన తీరుపై పార్టీ హైకమాండ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

మంగళవారం ఎమ్మెల్యే అరవిందబాబుకు ఫోన్ చేసినా స్పందించకపోవడం పట్ల పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అసహనం వ్యక్తం చేశారు. న్యాయ సలహాదారు పోస్టుకు సిఫార్స్ చేస్తే.. అధికారులు ఆమోదించకుంటే.. ఈ విషయాన్ని పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకు రావాలని.. అంతేకానీ ఇలా చేస్తే ఎలా అంటూ ఎమ్మెల్యే తీరుపై హైకమాండ్ ఆగ్రహం చెందినట్లు సమాచారం. ఈ అంశంపై లిఖిత పూర్వక వివరణ ఇస్తానని పల్లాకు అరవిం దబాబు చెప్పారు. మరోవైపు నరసరావుపేట ఎమ్మెల్యే అరవిందబాబ్ను రెండు, మూడు రోజుల్లో అమరావతికి పిలిపించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశించిరని సమాచారం.

# రాజధాని అంశంలో జగన్ ఆటలకు చెక్ పడింది: ఎమ్మెల్యే సోమిరెడ్డి..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని చట్టబద్ధం చేస్తూ లోక్ సభ ఆమోదం తెలపడం సంతోషకర పరిణామమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రమంతా గర్వించేలా రాజధాని అమరావతి నిర్మాణం జరుగుతోందని తెలిపారు. అద్భుత రాజధాని నిర్మాణంతో సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి తన బ్రాండ్ చాటడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి కోసం 34 వేల ఎకరాల భూములిచ్చిన రైతుల త్యాగాన్ని రాష్ట్రం ఎప్పుడూ మరచిపోదని అన్నారు. మూడు రాజధానులలంటూ మూడు ముక్కలాట ఆడిన వైసీపీ అధినేత జగన్ రెడ్డి డ్రామాలకు ఇప్పుడు చెక్ పడిందని ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధానులే ఉండవంటూ ఈరోజు మరో కొత్త రాగం అందుకున్నారని ఆయనపై నిప్పులు చెరిగారు సోమిరెడ్డి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరులో పర్యటించిన సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు.ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట ్లాడుతూ. .'అమరావతే ఏపీ రాజధాని అంటూ ఏపీ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని లోక్ సభ ఆమో దించడం శుభపరిణామం. దేశంలోనే మొదట సారిగా ల్యాండ్ పూలింగ్ విధానాన్ని అంగీ కరించి 34 వేల ఎకరాలు ఇచ్చిన అమరావతి



రైతుల మేలును రాష్ట్రం ఎప్పటికీ మరిచిపోదు. అమరావతికి చట్టబద్ధత లభించడంతో భూముల విలువ పెరిగి, పెట్టుబడులు వస్తాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారం కూడా జోరం దుకు ంటుంది. జగన్ మోహన్ రెడ్డి సృష్టించిన గందరగోళ వాతావరణానికి నేటితో తెరప డింది. 2019 ఎన్నికలకు ముందు రాజధాని అమరావతిలో తాను ఇల్లు కట్టుకుంటున్నానని ప్రజలను నమ్మించి అధికారంలోకి రాగానే మూడు రాజధానుల పేరుతో మూడు ముక్క లాట ఆడారు.సీఎం ఎక్కడుంటే అదే రాజధానా సీఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అని కూడా జగన్ సెలవిచ్చారు.. అంటే కర్ణాటక రాష్ట్రం యలహంకలోని 29 ఎకరాల ప్యాలెస్‌లో ఆయన ఉంటే అదే రాజధానిగా భావి ంచాలేమో. హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో ఉంటే అదీ రాజధాని అనుకోవాలేమో.

# ఎస్పీ ఆఫీస్ బాత్‌రూమ్‌లో టీడీపీ ఎమ్మెల్యే.. అసలేం జరిగింది

**పల్నాడు జిల్లా :** ఎస్పీ కార్యాలయం మం గళవారం ఒక హై–వోల్టేజ్ డ్రామాకు వేది కైంది. తన మాట నెగ్గించుకోవడం కోసం అధి కార పార్టీకి చెందిన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు ఏకంగా పది గంటల పాటు ఎస్పీ ఛాంబర్‌ను వీడకుండా మొండికేశారు. చివరికి బాత్‌రూమ్‌లోకి వెళ్లి గడియ పెట్టుకోవడంతో, పోలీసులు తలుపులు పగలగొట్టి ఆయన్ను బయటకు తీసుకురావాల్సి వచ్చింది.మంగళవారం ఉదయం 11:30 గం టలకు ఎస్పీ బి.కృష్ణారావును కలిసేందుకు ఎమ్మెల్యే కార్యాలయానికి వచ్చారు. జిల్లా పోలీసు సెల్ న్యాయ సలహాదారుగా తాను సూచించిన రామినేని ప్రసాద్ పేరును ఎందుకు ఖరారు చేయలేదని ఆయన నిలదీశారు. ఎనిమిది నెలల క్రితమే లేఖ ఇచ్చినా ఎందుకు జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం విచారణ చేసి సంతకం చేస్తానని ఎస్పీ నచ్చజెప్పే ప్రయత్నం చేసినా, ఎమ్మెల్యే వినిపించుకోకుండా పెద్దగా కేకలు వేయడంతో ఆఫీసు ప్రాంగణమంతా ఒక్క సారిగా ఉలిక్కిపడింది.ఎమ్మెల్యే పట్టుదలకు తలొగ్గిన ఎస్పీ, చివరికి సిఫారసు లేఖపై సం తకం చేసి డీజీపీ కార్యాలయానికి పంపారు. అయితే, నియమక ఉత్తర్వు తన చేతికి వచ్చే వరకు కదిలేది లేదని ఎమ్మెల్యే అక్కడే భీష్మి ంచుక కూర్చున్నారు. పరిస్థితి విషమించడంతో రాత్రి 7 గంటల సమయంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రి పాఠి, ఇతర టీడీపీ నేతలు రంగంలోకి దిగా రు.ఈ క్రమంలో ఎమ్మెల్యే అరవిందబాబు అనూహ్యంగా ఎస్పీ ఛాంబర్‌లోని బాత్‌రూ మ్‌లోకి వెళ్లి లోపల గడియ పెట్టుకున్నారు. మంత్రులు లోకేశ్, అనిత కార్యాలయాల నుంచి ఫోన్లు వచ్చినా ఆయన స్పందించలేదు. చివరకు గత్యంతరం లేక పోలీసులు డంబెల్స్ సాయంతో బాత్‌రూమ్ తలుపులు పగలగొట్టి ఆయన్ను క్షేమంగా బయటకు తెచ్చారు.

కేవలం ఎస్పీ ఆఫీసులోనే కాకుండా, అంత కుముందు ఉదయం ఆర్డీవో కార్యాల యం లోనూ ఎమ్మెల్యే ఇలాంటి డిమాండే చేశారు.



తన అనుచరుడు గోపికి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వాలని ఆర్డీవో బాలకృష్ణపై ఒత్తిడి తెచ్చారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ఆదేశాలు రావా లని ఆర్డీవో వివరించినప్పటికీ, సుమారు గంట పాటు అక్కడ రాద్ధాంతం చేసి, హామీ పొందిన తర్వాతే అక్కడి నుంచి కదిలారు.బుధవారం సాయంత్రం లోపు నియామక పత్రం అంద జేస్తామని ఐజీ నుంచి హామీ లభిం చడంతో, రాత్రి 9:45 గంటల సమయంలో ఎమ్మెల్యే ఎస్పీ కార్యాలయం నుంచి బయటకు వచ్చారు. పది గంటల పాటు సాగిన ఈ రాజకీయ ఉత్కంఠ పల్నాడు జిల్లాలో మారింది.

# విమాన ప్రయాణికులకు బిగ్ షాక్.. ఇంధన ధర రెట్టింపు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:**ఇరాన్ - అమెరికా, ఇజ్రాయెల్ మధ్య నెలకున్న యుద్ధం కారణంగా పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకున్న సంగతి తెలిసిందే. ఈ యుద్ధ ప్రభావం ముడి చమురుపై తీవ్ర ప్రభావం చూపింది. అలానే ఈ ఉద్రిక్తతలతో సతమత మవుతోన్న విమానయాన సంస్థలపై ఇప్పుడు ఇంధన భారం పడింది. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ ధర నింగివైపు దూసుకె ళ్లోం ది. రికార్డు స్థాయిలో పెరిగి తొలిసారి రూ.2 లక్షల మార్క్ దాటింది. ఈ ప్రభావం విమాన టికెట్ల పై పడే అవకాశం ఉందని మార్కెట్ నిపు ణులు అభిప్రాయ పడుతున్నారు.సాధా రణంగా చమురు కంపెనీలు అంత ర్జాతీయ చమురు ధరలకు అనుగుణంగా ప్రతి నెలా ఒకటో తేదీన ఏటీఎఫ్ ధరలను సవరి స్తాయి. అలా ఇవాళ ఏప్రిల్ 1వ తేది కావడంతో ఏటీఎఫ్ ధరలను చమురు కం పెనీలు సవరించాయి. తాజాగా కిలో లీటర్ ఏటీఎఫ్ ధర ఏకంగా రూ.1,10,703 పెరిగి దేశ రాజధాని ఢిల్లీలో రూ.2,07,341కు చేరింది. గతంలో కిలో లీటర్ ధర రూ.96,638 ఉండగా.. ఇప్పుడు దాదాపు 114.5 శాతం మేర పెరిగింది. అలానే కోల్‌కతాలో రూ. 1,09,450, ముంబైలో రూ. 98,247, చెన్నైలో రూ. 1,09,873 గా ఏటీఎఫ్ ధరలు ఉన్నాయి.ఈ పెంపును పాక్షికంగా, దశలవారీగా మాత్రమే బదిలీ చేశామని పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. అలానే దేశీయ విమానయాన సంస్థలకు ఈ పెంపు 8.5శాతం మాత్రమే వర్తిస్తుందని కేంద్రం పేర్కొంది.పెరిగిన ఏటీఎఫ్ ధరలపై విమానాయ సంస్థల నుంచి ఇంతవరకూ ఎలాంటి స్పందన రాలేదు. కానీ, ఈ ప్రభావం రానున్న రోజుల్లో పెంచే చెబుతున్నారు.

# రైలు ప్రయాణికులకు షాక్.. రీఫండ్ నియమాల్లో మార్పులు..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:** భారతీయ రైల్వే టిక్కెట్ రద్దు, రీఫండ్ విధానంలో కీలక మార్పులు తీసుకొచ్చింది. ప్రయాణికుల సౌకర్యార్థం, ఖాళీగా ఉండే సీట్లను ఇతరులకు కేటాయించే ప్రక్రియను సులభతరం చేయడానికి ఈ నిర్ణయం తీసుకుంది. నేటి నుంచి ఈ కొత్త నిబంధనలు అమలులోకి వస్తున్నాయి. గతంలో ఉన్న నిబంధనలను సవరిస్తూ, రీఫండ్ పొందే సమయ పరిమితులను రైల్వే శాఖ పెంచింది.రీఫండ్ లభించని సమయం

గతంలో రైలు బయలుదేరడానికి 4 గంటల ముందు వరకు టిక్కెట్ రద్దు చేసుకునే అవకాశం ఉండేది. కానీ కొత్త నిబంధన ప్రకారం, రైలు బయలుదేరడానికి 8 గంటల లోపు టిక్కెట్‌ను రద్దు చేస్తే ప్రయాణికులకు ఒక్క రూపాయి కూడా రీఫండ్ రాదు. చార్ట్ తయారీ సమయంతో సంబంధం లేకుండా ఈ 8 గంటల నిబంధన వర్తిస్తుంది.


50 శాతం రీఫండ్:ఒకవేళ మీరు ప్రయాణానికి 8 గంటల నుంచి 24 గంటల మధ్యలో టిక్కెట్ రద్దు చేసుకుంటే, మీ టిక్కెట్ ధరలో 50 శాతం మాత్రమే వెనక్కి వస్తుంది. మిగిలిన సగం మొత్తాన్ని రైల్వే శాఖ రద్దు ఛార్జీల కింద మినహాయించుకుంటుంది.75 శాతం రీఫండ్: రైలు బయలుదేరడానికి 24 గంటల నుంచి 72 గంటల ముందు టిక్కెట్‌ను రద్దు చేసినట్లయితే, ప్రయాణికులకు 75 శాతం రీఫండ్ లభిస్తుంది. అంటే టిక్కెట్ ధరలో 25 శాతం మొత్తాన్ని రద్దు ఛార్జీలుగా కోత విధిస్తారు.

# రైలు బయల్దేరే ముందు ఎక్కే స్టేషన్ మార్పు.. రైల్వే కొత్త రూల్..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:**దేశవ్యాప్తంగా రైల్వేల్లో భారీ ఎత్తున సంస్కరణలు చేపడుతున్న కేంద్రం ఇవాళ్టి నుంచి మరో నిబంధనలో మార్పు చేసింది. ఇది ఇవాళ్టి నుంచే అమల్లోకి కూడా వచ్చేసింది. ఓ స్టేషన్ లో టికెట్ బుక్ చేసుకున్న ప్రయాణికులు దాన్ని మార్చుకునేందుకు గతంలో ఉన్న నిబంధనలను రైల్వేశాఖ మార్పు చేసింది. ఇందుకు పలు షరతులు కూడా పెట్టింది. కాబట్టి ఇకపై ఇలా బోర్డింగ్ పాయింట్ మార్చుకోవాలనే ప్రయాణికులు ఈ కొత్త నిబంధనను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉంటుంది.గతంలో ఏదైనా రైలుకు ఏదైనా స్టేషన్ నుంచి రిజర్వేషన్ టికెట్ బుక్ చేసుకున్నప్పుడు దాన్ని మార్చుకోవాల్సి వస్తే 24 గంటల ముందు చేసుకోవాల్సి వచ్చేది. అప్పుడు నాలుగు గంటల ముందు ప్రిపేర్ చేసే ఫస్ట్ ఛార్ట్ లో ఈ మార్పు కనిపించేది. అలా కాకుండా మధ్యలో మార్చుకుంటే ఇబ్బందులు తప్పేవి కాదు. కానీ ఇప్పుడు రైల్వే శాఖ దాన్ని కాస్తా రైలు బయలుదేరడానికి అర గంట ముందుకు మార్చేసింది. దీంతో ప్రయాణికులు ఇలా చేసుకున్న బోర్డింగ్ స్టేషన్ మార్పు సెకండ్ చార్ట్ లో కనిపిస్తుంది.ఇలా బోర్డింగ్ పాయింట్ల మార్పును ఐఆర్సీటీసీ వెబ్ సైట్ తో పాటు రైల్వే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద కూడా చేసుకునేందుకు ఇవాళ్టి నుంచి అవకాశం కల్పించారు. టికెట్ తో పాటు ఐడీ ప్రూఫ్ ను సమర్పించి ఇలా బోర్డింగ్ పాయింట్ మార్చుకోవచ్చు. అయితే ఇలా బోర్డింగ్ పాయింట్ మార్చుకునేందుకు కేవలం కన్ ఫమ్ టికెట్లు కలిగిన వారితో పాటు ఆర్ఏసీ టికెట్లు ఉన్న వారికి మాత్రమే అవకాశం కల్పిస్తారు. వెయిటింగ్ లిస్ట్ లో ఉన్న ప్రయాణికులకు ఛాన్స్ లేదు. ఇద కూడా ఒకసారే మార్చుకోవచ్చు. సెకండ్ చార్ట్ ప్రిపరేషన్ కు ముందే ఇలా బోర్డింగ్ పాయింట్ మార్పు కోరేందుకు అవకాశం ఉంటుంది.

# మనదేశంలో అత్యధికంగా పెట్రోలియంను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రం ఇదే..



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:**పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. 33 రోజులుగా ఇరాన్- ఇజ్రా యెల్- అమెరికా యుద్ధం కొనసా గుతూ నే ఉంది. ఓ వైపు చర్చలు అంటూనే మరోవైపు దాడులకు పాల్పడుతోంది అమెరికా. పశ్చి మాసియాలో సైన్యాన్ని మోహరించింది. ఇక ఇరాన్ సైతం ప్రతీకార దాడులను వేగవంతం చేసింది. అమెరికా భూతల దాడులు చేస్తే టెక్ సంస్థలపై దాడులు చేస్తామని ఇరాన్ సంచలన వార్నింగ్ ఇచ్చింది. ఇక యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసిన విష యం తెలిసిందే. దాంతో ప్రపంచ దేశాలు చమురు సంక్షోభంలో మునిగిపో యాయి .ప్రప ంచ దేశాల్లో చమురు కొరత తీవ్రంగా ఉంది. ఎన్నో దేశాల్లో ముడి చమురు రవాణాకు అత్య ంత కీలకమైన అంతర్జాతీయ జలమార్గం హో ర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ప్రతి రోజూ ప్రపంచవ్యాప్తంగా జరిగే ముడి చము రు సరఫరాలో 20 శాతం హోర్ముజ్ జలసంధి మీదుగానే జరుగుతుంది. అలాగే రోజూ భారత్ కు వచ్చే 5.5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమ ురులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లు హోర్ముజ్ మీదుగానే వస్తుంటుంది. అలాగే భారత్ కు చెందిన 40 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతులు, 54 శాతం లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ దిగుమతులు హోర్ముజ్ జలసంధి మీదుగానే వస్తుంటాయి. ఈ పరిణామాల మధ్య భారత్ లో అత్యధికంగా చమురును ఉత్పత్తి చేసే రాష్ట్రం గురించి తెలుసా..?భారత్ లో అత్యధికంగా పెట్రోలియంను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా రాజస్థాన్ తొలి స్థానంలో ఉంది. ఎడారి ప్రాంతంగా ఉన్న రాజస్థాన్.. ఇప్పుడు దేశంలోనే అత్యధికంగా పెట్రోలియంను ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలిచింది. దేశంలోని డొమెస్టిక్ క్రూడ్ ఆయిల్ సరఫరాలో దాదాపు 20- 25 శాతం ఇక్కడి నుంచే ఉత్పత్తి అవుతుంది. రాజస్థాన్ లోని బార్మర్- సంచార్ బేసిన్ లో అత్యధికంగా పెట్రోలియం లభ్యం అవు తుంది. ఇక్కడే మంగళ, భాగ్యం, ఐశ్వరి యా ఆయిల్ ఫీల్డ్స్ లోకేట్ అయి ఉన్నా యి.రాజస్థాన్ భూమి లోపల సాండ్ స్టోన్ కింది భాగంలో చమురు నిల్వలు ఉన్నాయి. వేల సంవత్సరాల ఆర్గానిక్ మెటీరియల్ పూడ్చబడి ఉంది. అధిక హీట్ అండ్ ప్రెషర్ కారణంగా చమురు ఏర్పడింది. ఈ ఆయిల్ ను కెర్న్ ఆయిల్ అండ్ గ్యాస్(వేదాంత) కంపెనీలు మోడర్న్ టెక్నాలజీని తీస్తాయి.

# తాజా కోడిగుడ్డును గుర్తుపట్టడం ఇక ఈజీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 01:**మనం రోజూ తినే కోడి గుడ్డు ఎంత పాతది? కోడి అది ఎప్పుడు పెట్టింది? ఎప్పుడు పాడై పోతుంది? ఇప్పటివరకు వీటికి సమాధానం కేవలం పౌల్ట్రీ యజ మానులకే తెలుసు. కానీ, ఇకపై ప్రతి సామాన్య వినియోగదారుడు గుడ్డు తాజా దనాన్ని చూసి మరీ కొనుగోలు చేయవచ్చు. ప్రభుత్వం నేటి నుంచి గుడ్ల విక్రయాలపై అత్యంత కఠినమైన, పారద ర్శకమైన ఆహార భద్రతా నిబంధనలను అమలులోకి తీసుకు రానుంది. దేశంలోనే ఇలాంటి నిర్ణయం తీసు కున్న మొదటి రాష్ట్రంగా రికార్డు సృష్టించిన స్టేట్ ఏంటో తెలుసా?.కొత్త నిబంధనల ప్రకారం, విక్రయించే ప్రతి గుడ్డుపై అది పెట్టిన తేదీ గడువు తేదీ తప్పనిసరిగా ముద్రించి ఉండాలి. ఇకపై హోల్‌సేల్ మార్కెట్లు, కిరాణా దుకాణాలు లేదా రిటైల్ సెంటర్లలో డేట్ మార్కింగ్ లేని గుడ్లను విక్రయిస్తే చేస్తారు.

# దారుణం.. రీఛార్జ్ చేయించుకోవడానికి వెళ్లిన మహిళను..



**బిహార్:** బిహార్‌లో అత్యంత దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. సెల్‌ఫోన్ రీఛార్జ్ చేయించుకోవడానికి వెళ్లిన మహిళపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. ఆమెను లైంగికంగా వేధించారు. మొబైల్ టెక్నీషియన్‌తో ఆమె ఎఫైర్ పెట్టుకుందన్న అనుమానంతో ఈ దారుణానికి ఒడిగట్టారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. నలంద జిల్లాలోని అజయ్‌పూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ సెల్‌ఫోన్ రీఛార్జ్ చేయించుకోవడానికి స్థానికంగా ఉండే షాపునకు వెళ్లింది. మొబైల్ రిపేర్ టెక్నీషియన్‌తో ఆమెను చూసిన స్థానికులు కొందరు ఆగ్రహానికి గురయ్యారు. మొబైల్ రిపేర్ టెక్నీషియన్‌తో ఆమెకు ఎఫైర్ ఉందన్న అనుమానంతో రెచ్చిపోయి ప్రవర్తించారు. ఇద్దరూ షాపులో ఉండగానే బయటినుంచి తాళం వేశారు. ఆ మహిళ కిటికీ నుంచి బయటకు దూకి, అక్కడినుంచి పారిపో వడానికి ప్రయత్నించింది. ఈ నేపథ్యంలోనే జనం ఆమె జుట్టు పట్టుకుని వీధుల్లో ఈడ్చు కెళ్లారు. ఆమెపై విచక్షణా రహితంగా దాడి చేశారు. బలవంతంగా ఆమె నుదుటిపై సిందూరం పెట్టి పెళ్లి చేసుకోవడానికి ప్రయ త్నించారు. ఆమె కన్నీరు మున్నీరుగా విలపిస్తూ వారిని ప్రాధేయపడినా కనికరించలేదు. లైంగికంగా ఆమెను వేధించారు.

అతి కష్టం మీద ఆ బాధితురాలు వారినుంచి తప్పించుకుంది. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. దాడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మహిళపై దాడికి పాల్పడ్డ వారిలో ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. మిగిలిన వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. కాగా, బాధిత మహిళ తన ముగ్గురు పిల్లలు, అత్తతో కలిసి గ్రామంలో నివాసం ఉంటోంది. భర్త పుణెలో దినసరి కూలీగా పనిచేస్తున్నాడు. భార్యపై దాడి

జరిగిన సంగతి తెలియగానే హుటాహుటిన ఇంటికి వచ్చేశాడు.

# రోజూ భర్తకు సెక్సువల్ టార్చర్.. ఆ వీడియోలు చూపించి ఇలా చేయాలని..



**బెంగళూరు:**సాధారణంగా వైవాహిక జీవితంలో మహిళలు వేధింపులకు గురవ్వడం చూస్తు ంటాం. కానీ బెంగళూరులో ఓ భర్త తన భార్యపై చేసిన ఆరోపణలు సమాజాన్ని విస్మ యానికి గురిచే స్తున్నాయి. నగరబావికి చెందిన 37 ఏళ్ల వ్యక్తి తన భార్య శిల్ప తనను లైంగి కంగా, మాన సికంగా తీవ్రంగా వేధిస్తోందని జక్కూరు పోలీసులను ఆశ్రయించాడు. ఆమె తనకు అశ్లీల వీడియోలు పంపిస్తూ.. వాటిలో ఉన ట్లుగానే ప్రవర్తించాలని ఒత్తిడి చేసేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంతే కాకుండా.. ఆమె తన ఓ స్నేహితుడితో శృంగార కృత్యాల్లో పాల నాలని తనను బలవంతం చేసేదని.. ఆ వ్యక్తితో సన్నిహితంగా ఉండాలని ఒత్తిడి తెచ్చేదని బాధితుడు చేసిన ఆరోపణలు ఇప్పుడు చర్చ నీయాంశమయ్యాయి.వివాహేతర సంబ ంధాలుతన భార్య కేవలం లైంగికంగానే కాకు ండా మానసికంగా కూడా తనను క్రూరంగా హింసించేదని బాధితుడు వెల్లడించాడు. తన సంపాదన తక్కువగా ఉందని.. ఆమె విలాసవంతమైన జీవనశైలికి సరిపడా డబ్బులు ఇవ్వలేకపోతున్నానని ప్రతిరోజూ ఎగతాళి చేసేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆమె నిరంతరం తన ధనిక స్నేహితులతో గడుపుతూ తనను చిన్నచూపు చూసేదని ఆవేదన వ్యక్తం చేశాడు. వీటన్నింటికీ తోడు ఆమె తన మాజీ ప్రియులతో ఇంకా వివాహేతర సంబంధాలు కొనసాగిస్తున్నట్లు తనతో స్వయంగా ఒప్పుకుందని.. తన ప్రైవేట్ విషయాలను ఇతరులతో పంచుకుంటూ తనను మానసిక క్షోభకు గురిచేసేదని ఆరోపించాడు.అత్తమామల జోక్యంఈ వివాదంలో అత్తమామల పాత్ర కూడా ఉందని బాధితుడు ఆరోపిస్తున్నాడు. తన అత్త ఆశా తమ వ్యక్తిగత జీవితంలో విపరీ తంగా జోక్యం చేసుకునేదని.. తన కూతురికి అంతకంటే మంచి సంబంధం చూస్తానని.. తనను వదిలేసి వెళ్లిపోవాలని నిరంతరం రెచ్చ గొట్టేదని తెలిపాడు. ఇక మామ మాధవ కృష్ణ ఏకంగా మనుషులను పంపి తనను బెదిరించాడని బాధితుడు తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ కుటుంబ కలహాల కారణంగా తాము ఉంటున్న విల్లాలోకి తనను రాకుండా అడ్డుకున్నారని.. అత్తమామల ప్రోద్బలంతోనే భార్య తనపై ఈ స్థాయిలో విరుచుకుపడేదని ఆరోపించాడు.

భర్త రోడ్డున పడిన వైనంగతేడాది సెప్టెంబర్ 24న తనను కట్టుబట్టలతో ఇంటి నుంచి వెళ్లగొట్టారని బాధితుడు వాపోయాడు. కేవలం తన ల్యాప్‌టాప్, యూనిఫాం తప్ప మరేమీ తీసుకెళ్లనివ్వలేదని తెలిపాడు. తన వద్ద ఉండాల్సిన రూ. 1.87లక్షల నగదు, సుమారు 100 గ్రాములకు పైగా బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను భార్య తన వద్దే ఉంచు కుందని ఆరోపించాడు. వీటన్నింటికంటే ముఖ్య ంగా తన పాస్‌పోర్ట్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్లను కూడా ఆమె లాక్కుందని.. ల్యాప్‌టాప్‌లో ఉన్న తమ పెళ్లి ఫోటోలు, వీడియోలను ఉద్దేశ పూర్వకంగా డిలీట్ చేసి తనను మరింత కుంగ దీసిందని బాధితుడు పోలీసులకు వివరి ంచాడు.ఈ ఫిర్యాదును నమోదు చేసుకున్న బెంగళూరు పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. అయితే ఈ కేసులో మరో కోణం కూడా వెలుగులోకి వచ్చింది. భర్తపై భార్య కూడా తమిళనాడులో తీవ్రమైన ఆరోపణలతో కౌం టర్ ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ప్రస ్తుతం ఇరువురి మధ్య కోర్టులో కూడా కేసులు నడుస్తున్నాయి. ఇది కేవలం ఆస్తుల గొడవనా లేక నిజంగానే లైంగిక వేధింపులు జరిగాయా అన్న కోణంలో జరుపుతున్నారు.

# తమిళ ఎన్నికల్లో గెలిచేదెవరంటే క్లియర్ గా తేల్చేసిన లోక్ పోల్ సర్వే..



**తమిళనాడు:**తమిళనాడు ఈసారి అసెంబ్లీ ఎన్నికల పోరు ఉత్కంఠ రేపుతోంది. దీనికి కారణం ఐదేళ్ల పాలన తర్వాత ప్రజాతీర్పు కోరు తున్న డీఎంకే కూటమికి విపక్ష అన్నాడీఎంకే కూటమి, విజయ్ కొత్త పార్టీ టీవీకే నుంచి ఎదురవుతున్న గట్టిపోటీయే. దీంతో పలు సర్వేలు సైతం ఈసారి డీఎంకే కూటమి వెనుకబడిందని, అన్నాడీఎంకే కూటమికి గెలుపు అవకాశాలు ఉన్నాయని తేల్చేశాయి. ఈ నేపథ్యంలో గతంలో పలు విజయవంతమైన సర్వేలు చేసిన లోక్ పోల్ సంస్థ తన సర్వే ఫలితాలు వెల్లడించింది.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే, అన్నాడీఎంకే కూటములతో పాటు విజయ్ కొత్త పార్టీ టీవీకే మధ్య త్రిముఖ పోటీ ఉంటుందని భావించినా, అంతిమంగా ముఖాముఖీ పోరే జరగబోతోందని లోక్ పోల్ సర్వే తేల్చేసింది. డీఎంకే-అన్నాడీఎంకే మధ్యే పోటీ నెలకున్నట్లు తన తాజా సర్వేలో వెల్లడిం చింది. టీవీకే ప్రభావం ఏమాత్రం లేదని కూడా ఇందులో తెలిపింది. రాష్ట్రంలోని 234 సీట్లలో డీఎంకే కూటమి అత్యధికంగా 181-189 సీట్లు సాధించి విజేతగా నిలవబోతోందని సర్వే తేల్చింది.ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే కూటమికి 40.1 శాతం ఓట్లు లభిస్తున్నట్లు లోక్ పోల్ సర్వేలో వెల్లడించింది. రెండో స్థాన ంలో నిలవబోతున్న అన్నాడీఎంకే కూటమి కేవ లం 38-42 సీట్లు మాత్రమే సాధిస్తుందని, 29 శాతం ఓటర్లు మాత్రమే ఆ కూటమిని ఆద రిస్తున్నట్లు లోక్ పోల్ తెలిపింది. అలాగే విజయ్ పార్టీ టీవీకేకు కేవలం 8-10 సీట్లు మాత్ర తమే లభిస్తాయని అంచనా వేసింది. అయితే 23.9 శాతం ఓట్లు లభిస్తున్నట్లు తేల్చింది.

# క్లీన్ స్వీప్ - చరిత్రలో లేని విధంగా మారిన కేరళ ఓటర్ సరళి




**కేరళ:**దశాబ్దాల ఆచారాన్ని తిరగరాస్తూ 2021లో వరుసగా రెండోసారి అధికారాన్ని చేజిక్కిం చుకున్న లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్డీఎఫ్)కు 2026 ఎన్నికల్లో గట్టి ఎదురుదెబ్బ తగలను ందా? తాజా సర్వే గణాంకాలు అవుననే అంటు న్నాయి. మల్టీసోర్స్ న్యూస్-- సి ఓటర్ సంయుక్తంగా నిర్వహించిన భారీ ఎగ్జిట్ పోల్/ అభిప్రాయ సేకరణలో యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ స్పష్టమైన ఆధిక్యం దిశగా దూసు కుపోతున్నట్లు వెల్లడైంది. దాదాపు 90 వేల మంది అభిప్రాయాలను సేకరించి రూపొ ందించిన ఈ నివేదిక కేరళ రాజకీయాల్లో పెను సంచ లనానికి తెరలేపింది.మొత్తం 140 అసెంబ్లీ స్థానాలున్న కేరళలో ప్రభుత్వ ఏర్పా టుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 71. సర్వే అంచనాల ప్రకారం.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ 69 నుంచి 81 స్థానాలను గెల ుచుకునే అవకాశం ఉంది. మరోవైపు, ప్రస్తుత అధికార పక్షం ఎల్డీఎఫ్ 57 నుంచి 69 స్థానాలకే పరిమితమయ్యే సూచనలు కనిపి స్తున్నాయి.గత ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోయిన ఎన్డీఏ (బీజేపీ), ఈసారి 1 నుంచి 5 స్థానాల వరకు తన బలాన్ని పెంచుకునే అవకాశం ఉందని సర్వే పేర్కొంది. 2021లో 99 స్థానాలతో విరాజిల్లిన ఎల్డీఎఫ్, ఇప్పుడు ఓట్ల క్షీణతతో తీవ్ర ఒత్తిడిలో ఉన్నట్లు స్పష్టమవుతోంది.ఈ ప్రాంతం ఇప్పటికీ ఎల్డీఎఫ్‌కు కంచుకోటగానే ఉంది. తిరువ నంతపురం (8-10 సీట్లు), అలప్పుజ (6-8 సీట్లు) జిల్లాల్లో లెఫ్ట్ ఫ్రంట్ ఆధిపత్యం కొన సాగుతోంది. అయితే, పతనంతిట్టలో యూ డీఎఫ్ అనూహ్యంగా పుంజుకోవడం ఎల్డీఎఫ్‌కు ఆందోళన కలిగించే అంశం. ఇక్కడ ఎన్డీఏ కూడా కొన్ని నియోజకవర్గాల్లో (ముఖ్యంగా కజకూట్టం, నేమం) గట్టి పోటీ ఇస్తోంది.మధ్య కేరళ:గతంలో ఎల్డీఎఫ్ పట్టు సాధించిన ఈ ప్రాంతం ఇప్పుడు పూర్తిగా యూడీఎఫ్ వైపు మళ్లింది. ఎర్నాకులం, కొట్టాయం, ఇడుక్కి జిల్లాల్లో యూడీఎఫ్ క్లీన్ స్వీప్ చేసే దిశగా ఉంది . ఎర్నాకులంలో యూడీఎఫ్ 12-14 స్థానాలు గెలుచుకునే అవకాశం ఉందని సర్వే చెబుతోంది.కన్నూర్, కాసరగోడ్ వంటి లెఫ్ట్ కోటలను ఎల్డీఎఫ్ కాపాడుకుంటున్నప్పటికీ, మలప్పురం మరియు వైనాడ్‌లలో యూడీఎఫ్ తన పట్టును మరింత బిగించింది. ముఖ్యంగా మలప్పురంలో యూడీఎఫ్ 14-16 స్థానాల్లో జయకేతనం ఎగురవేయనుంది.

కీలక నియోజకవర్గాల్లో హోరాహోరీఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ప్రాబల్యం ఫలితాలను శాసించనుంది. తిరువనంతపురంలో వి. మురళీధరన్, రాజీవ్ చంద్రశేఖర్ వంటి ఉద్దండులు బీజేపీ తరపున గట్టి పోటీ ఇస్తు ండగా, ఎల్డీఎఫ్ మంత్రులు పి. రాజీవ్, కే.ఎన్. బాలగోపాల్ వంటి వారు తమ స్థానా ల్లో స్వల్ప ఆధిక్యంతో పోరాడుతున్నారు. పా లక్కాడ్‌లో రమేష్ పిశారోడి, అదూర్‌లో సి.వి. శాంతాకుమార్ వంటి యూడీఎఫ్ అభ్య ర్థులు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నారు.

ప్రభుత్వ వ్యతిరేకతే ప్రధాన అస్త్రం?ప్రభుత్వ వ్యతిరేకత, యువతలో పెరిగిన అసంతృప్తి, ప్రాంతాలవారీగా మారిన ఓటింగ్ సరళి యూడీఎఫ్‌కు వరంగా మారినట్లు కనిపిస్తోంది. డిసెంబర్ నుంచి మార్చి వరకు మూడు విడతలుగా నిర్వహించిన ఈ సర్వే, కేరళలో ఈసారి 'పాలన మార్పు' (ఖాశీషవతీ నాష్ట్రఅట్) ఖాయమని సంకేతాలిస్తోంది. అయితే, స్వల్ప మెజారిటీలతో ఫలితాలు తారుమారయ్యే అవకాశం ఉన్నందున, మారనుంది.

# ముగ్గురమ్మల స్వరూపం- త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి చరిత్ర ఇదే

వైష్ణోదేవి ఆలయం ప్రసిద్ధి చెందిన అమ్మవారి పుణ్యక్షేత్రం. ఈ పుణ్యక్షేత్రం వైష్ణవ దేవి కొండలపై నెలకొని ఉంది. హిందువులు వైష్ణవ దేవినే మాతా రాణి అని, వైష్ణవి అని కూడా సంభోదిస్తారు. వైష్ణోదేవి యాత్ర చాలామంది చేసి ఉంటారు కానీ అందరికీ అమ్మవారి చరిత్ర గురించి తెలిసి ఉండకపోవచ్చు. ఈ కథనంలో వైష్ణో దేవి ఆలయంలో కొలువైన అమ్మవారి చరిత్ర గురించిన తెలుసుకుందాం.



**ముగ్గురమ్మలు మూర్తీభవించిన దేవిగా!**
తనను దర్శించిన భక్తులకు ధర్మార్ధ కామ మోక్షాలు ప్రసాదించే జగజ్జననిగా వైష్ణో దేవి మాత పూజలందుకుంటోంది. ఈ చల్లని తల్లి దర్శనార్ధం భక్తులు ఎక్కడెక్కడి నుంచో సంవత్సరం పొడుగునా అశేష సంఖ్యలో తరలి రావడం ఈ తల్లి మహిమకి నిదర్శనం. ఆ దేవిని దర్శించినవరెవరూ రిక్త హస్తాలతో వెను తిరగరని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**వైష్ణోదేవి ఆలయం ఎక్కడుంది?**
వైష్ణోదేవి ఆలయం జమ్ము కశ్మీర్?లోని కాట్రా అనే ప్రదేశంలో పర్వత శిఖరాల్లో సముద్రమట్టానికి 5200 అడుగుల ఎత్తులో వెలసి ఉంది. త్రికూట పర్వత గుహలో వెలసిన వైష్ణోదేవి తన భక్తుల కోర్కెలు తీర్చే చల్లని తల్లి. అత్యంత పురాతనమైన ఈ ఆలయం ఏ యుగానికి చెందినదో ఆధారాలు లేవు. శాస్త్రవేత్తలు తమ పరిశోధనలో ఈ ఆలయం వున్న గుహ ఒక మిలియన్ సంవత్సరాల ప్రాచీనమైనదని కనుగొన్నారు.

**ఉత్తరాది వారి కొంగు బంగారమై విలసిల్లే ఈ దేవి**
వైష్ణోదేవి ప్రాశస్త్యం దక్షిణాదిలో అంత ఎక్కువగా కనబడదు. అందుకే అక్కడివారు ఈ దేవిని లక్ష్మీ స్వరూపమని కొందరు, పార్వతీ స్వరూపమని కొందరు చెబుతారు. నిజానికి మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతి ఈ ముగ్గురి తేజోమయ స్వరూపమే ఈ తల్లి.

**వైష్ణోదేవి పవిత్ర గాథ**
పూర్వం జగన్మాత తాను అసుర సంహారంలో నిమగ్నమై ఉన్న సమయంలో భూలోకంలో ధర్మాన్ని రక్షించి, ప్రజలని కాపాడేందుకు మహాలక్ష్మి, మహాకాళి, మహా సరస్వతుల తేజస్సుతో ఒక శక్తిని ఆవిర్భవింప చేసింది. సంకల్పమాత్రం చేత అక్కడ అందమైన యువతి ప్రత్యక్షమైంది. వారు ఆ యువతిని భూలోకంలో ధర్మ సంరక్షణార్ధం రత్నాకర సాగర్ అనే ఆయనకి పుత్రికగా విష్ణు అంశతో జన్మించి ధర్మ హిత కార్యాలు చేయమని, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత శ్రీ మహా విష్ణువు లో ఐక్యం చెందుతావని చెబుతారు. ఆ మహాశక్తుల ఆదేశానుసారం రత్నాకరసాగర్ ఇంట జన్మించిన ఆ బాలిక వైష్ణవిగా పెరగసాగింది.

**చిరుప్రాయంలోనే తపస్సు**
వైష్ణవి చిన్నతనం నుంచి జ్ఞాన సముపార్జనలో లీనమైంది. తపస్సుతో తన జీవన ధ్యేయం సాధ్యమని తలచి అడవుల్లోకి వెళ్లి తపస్సు చేయసాగింది. అదే సమయంలో 14 సంవత్సరాలు అరణ్యవాసంలో వున్న శ్రీరామచంద్రుడు అక్కడికి వచ్చాడు. వైష్ణవి శ్రీరామచంద్రుణ్ణి ఆ శ్రీమహావిష్ణువుగా గుర్తించి, తనని ఆయనలో లీనం చేసుకోమని కోరింది. శ్రీరామచంద్రుడు దానికి తగిన సమయం కాదని, తన అరణ్యవాసం తర్వాత తిరిగి వైష్ణవి దగ్గరకు వస్తానని , ఆ సమయంలో ఆమె తనని గుర్తిస్తే తప్పక తనలో ఐక్యం చేసుకుంటానని తెలిపాడు.

**శ్రీరాముని గుర్తించని వైష్ణవి**
ఆ ప్రకారమే శ్రీరామచంద్రుడు అరణ్యవాసం, రావణవధానంతరం అయోధ్యకు తిరిగి వెళ్తూ ఆమె దగ్గరకు ఒక వృద్ధుడి రూపంలో వచ్చాడు. కానీ ఆ సమయంలో వైష్ణవి ఆయనని గుర్తించలేకపోతుంది. అందుకని భగవంతునిలో ఐక్యమయ్యే ఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట పర్వతసానువుల్లో ఆశ్రమాన్ని నెలకొల్పుకుని తన తపస్సు కొనసాగించింది. అనతికాలంలోనే ఆవిడ శక్తిని గ్రహించిన ప్రజలు అమ్మవారి దర్శనం కోసంఆవిడ కోరిక తీరలేదు. అప్పుడు బాధపడుతున్న వైష్ణవిని శ్రీరామచంద్రుడు ఓదార్చి, ఆమె తనలో ఐక్యమవటానికి తగిన సమయమింకా రాలేదని, కలియుగంలో తాను కల్కి అవతారం ధరిస్తానని, అప్పుడు ఆమె కోరిక నెరవేరుతుందని ధైర్యం చెప్పాడు. త్రికూట పర్వత సానువుల్లో ఆశ్రమం నెలకొల్పుకుని తపస్సు కొనసాగిస్తూ, ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలు అవరోహించమని, ప్రజల మనోభీష్టాలు నెరవేర్చి, ప్రజల కష్టాలు తీర్చమని ఆదేశించాడు. శ్రీరామచంద్రుని ఆజ్ఞానుసారం వైష్ణవి త్రికూట త్రికూట పర్వతానికి రావడం మొదలు పెట్టారు.

**భైరవ నాథుని ఆగడాలు**
కొంతకాలం తర్వాత గోరఖ్ నాథ్ అనే తాంత్రికుడు వైష్ణవి గురించి, ఆమె దీక్ష గురించి తెలుసుకుని, శ్రీరామచంద్రుడు ఆదేశించిన ప్రకారం ఆమె ఆధ్యాత్మికంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిందో లేదో తెలుసుకోవాలనే కుతూహలంతో, వివరాలు తెలుసుకోవడానికి అత్యంత సమర్ధుడైన తన శిష్యుడు భైరవనాధుణ్ణి పంపాడు. భైరవ నాధుడు చాటుగా వైష్ణనిని గమనించాడు. తపస్విని అయినా వైష్ణవి ఎల్లప్పుడు ధనుర్బాణాలు ధరించి వుండటం, ఆవిడకి రక్షగా లంగూర్, ఒక భయంకర సింహం వుండటం గమనించాడు. భైరవ నాధుడు వైష్ణవి అందానికి ముగ్ధుడై తనని వివాహం చేసుకోమని ఆమెని వేదించసాగాడు.

**భైరవ సంహారం**
ఒకానొక సమయంలో భైరవుడు వైష్ణవిపట్ల అమర్యాదగా ప్రవర్తించాడు. అయితే ఈ వివాదం పెద్దది చేసి భైరవుని శిక్షించటం ఇష్టంలేని వైష్ణవి తన తపస్సును కొనసాగించటానికి వాయురూపంలో పర్వతాల్లోకి వెళ్తుంది. కానీ భైరవుడు ఆమెని వదలకుండా వెంటాడుతాడు. ఆ సమయంలో త్రికూట పర్వతంలోని ఈ పవిత్ర గుహ బయట దగ్గర తనను వెంటాడుతున్న భైరవుడి తలని ఒక్క వేటుతో నరుకుతుంది. తెగిన భైరవుడి తల కొంచెం దూరంలో ఒక పర్వత శిఖరం మీద పడింది. అప్పుడు తన తప్పుతెలుసుకున్న భైరవుడు వైష్ణవీదేవిని క్షమించమని ప్రార్ధిస్తాడు. మాత దయతలచి తన భక్తులంతా తన దర్శనం తర్వాత భైరవుణ్ణి దర్శిస్తారని, అప్పుడే వారి యాత్ర సంపూర్ణమవుతుందని వరమిస్తుంది.

**ముగ్గురమ్మల స్వరూపం**
తదనంతరం వైష్ణవి తన ధ్యేయం నెరవేర్చుకోవడానికి, శ్రీ మహావిష్ణువు లో లీనమయ్యే అర్హత సంపాదించుకోవడానికి, త్రికూట పర్వతం పైన గుహలో లక్ష్మి, సరస్వతి, పార్వతి స్వరూపాలైన 3 తలలతో 5.5 అడుగుల ఎత్తయిన రాతి రూపం ధరించింది. వైష్ణోదేవి గుహాలయం లో మనకి కనిపించే మూడు రాతి రూపాలను స్థానిక ప్రజలు పిండి అంటారు. వాటినే మహాకాళీ, వైష్ణో దేవి, మహా సరస్వతి గా అక్కడి పండితులు చెప్పారు ఇదే వైష్ణో దేవి కథ. వైష్ణోదేవి యాత్ర చేయాలనుకునే వారు కాలినడకన, డోలీల్లో, గుర్రాలపై కొండమీదకు చేరుకోవచ్చు. ఎత్తైన కొండల మీద నుంచి కనిపించే అందమైన ప్రకృతి దృశ్యాలు ప్రయాణం బడలికను తెలియనీయదు. యాత్ర మొత్తం భక్తులు 'జై మాతాకీ' అంటూ లయ బద్ధంగా చేసే యాత్రికుల్లో ఎనలేని ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

# తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు- పూర్తి వివరాలు మీ కోసం!





ఫాల్గుణ మాసంలో ప్రతి నరసింహ క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఒకటి రెండు రోజుల తేడాతో దాదాపు అన్ని నరసింహ క్షేత్రాల్లో ఇదే మాసంలో బ్రహ్మోత్సవాలు జరగడం విశేషం. ఇప్పటికే ఇటు యాదగిరి గుట్ట, అటు అహోబిలంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో తరిగొండ నరసింహ స్వామి క్షేత్రంలో కూడా బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలు ఎప్పటి నుంచి ప్రారంభం కానున్నాయి? ఏ రోజు ఏ ఉత్సవం జరగనుంది తెలుసుకునే ముందు తరిగొండ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ విశేషాలు కూడా ఈ కథనంలో తెలుసుకుందాం. పెరుగు కుండలో దర్శనమిచ్చిన నరసింహుడు
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లాలో శ్రీ తరిగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయం వెలసి ఉంది. పూర్వం తరిగొండ ప్రాంతాన్ని 'తరికుండ' అని పిలిచేవారు. ద్రవిడ భాషలో 'తైర్' అంటే పెరుగు అని అర్ధం. పూర్వం ఈ గ్రామంలోని ఓ స్త్రీ పెరుగు చిలుకుతున్నప్పుడు పెరుగు కుండలో సాలగ్రామ రూపంలో లక్ష్మి నరసింహ స్వామి దర్శనమిచ్చాడంట! అదే సమయంలో ఆ గ్రామంలో నివసించే ఒక భక్తునికి స్వామి కలలో సాక్షాత్కారమిచ్చి తనకు ఆలయం నిర్మించి పెరుగు కుండలో దొరికిన తన సాలగ్రామాన్ని ప్రతిష్ఠించమని చెప్పాడంట! స్వామి ఆదేశం మేరకు నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి స్వయంభువుగా పూజలందుకుంటున్నాడు. 'తరికుండ' కాలక్రమేణా తరిగొండ గా వ ా రి ం ది . న త్య వీ ం ం త రి గొ ం డ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో దుర్వాస మహర్షి సత్య పీఠాన్ని ఏర్పాటు చేసాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. నరసింహ స్వామి ఆలయం వెలుపల స్వామికి ఎదురుగా ఉన్న ఈ బలిపీఠం వద్ద ఎంత ఘోరమైన నేరాలు చేసిన వారైనా సరే తమ తప్పును ఒప్పుకొని తీరాల్సిందే! అందుకే తప్పు చేసినవారు ఇక్కడ ప్రమాణాలు చేయడానికి భయపడతారు. కాణిపాకంలో వలే తరిగొండ క్షేత్రం కూడ సత్య ప్రమాణాలకు నెలవుగా మారింది.
బ్రహ్మోత్సవాలుతరిగొండలో ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసం శుద్ధ సప్తమి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 23, సోమవారం నుంచి మార్చి 4, బుధవారం వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఏ రోజు ఏ ఉత్సవం జరగనుందో తెలుసుకుందాం.బ్రహ్మోత్సవాల పూర్తి షెడ్యూల్
23 ఫిబ్రవరి సోమవారం అంకురార్పణ కార్యక్రమం జరుగుతుంది.
24, ఫిబ్రవరి మంగళవారం ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుంది, రాత్రి హంస వాహన సేవ జరగనుంది.
25, ఫిబ్రవరి బుధవారం ఉదయం ముత్యపుపందిరి వాహనం, రాత్రి హనుమంత వాహన సేవలు జరగనున్నాయి.
26, ఫిబ్రవరి గురువారం ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి సింహ వాహన సేవలు జరగనున్నాయి.
27, ఫిబ్రవరి శుక్రవారం ఉదయం బంగారు తిరుచ్చి ఉత్సవం, రాత్రి పెద్దశేష వాహనసేవలు జరుగనున్నాయి.28, ఫిబ్రవరి శనివారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి గరుడ వాహన సేవలు జరుగనున్నాయి.
మార్చి 1, ఆదివారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, రాత్రి సర్వభూపాల వాహనం జరుగుతుంది. తిరిగి సాయంత్రం కల్యాణోత్సవ ం జరుగుతుంది.మార్చి 2, సోమవారం ఉదయం రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం జరుగుతుంది.మార్చి 3, మంగళవారం ఉదయం రథోత్సవం జరుగుతుంది. ఈ రోజు రాత్రి చంద్ర గ్రహణం కారణంగా ఉత్సవ నిర్వహణ జరగకపోవచ్చు.మార్చి 4, బుధవారం ఉదయం వసంతోత్సవం అనంతరం చక్రస్నానం జరుగుతాయి. అదే రోజు రాత్రి జరిగే ధ్వజావరోహణం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.తరిగొండ శ్రీలక్ష్మి నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలకు మనం కూడా తరలి వెళ్దాం. బ్రహ్మోత్సవ వైభవాన్ని కళ్లారా వీక్షిద్దాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాలలో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# అందానికి 'పసుపు' నూనె - చర్మం తాజాగా ఉండటంతో పాటు మొటిమలు పోతాయట!

సౌందర్య పోషణలో పసుపు కీలక పాత్ర పోషిస్తుంది. అయితే, పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్ వల్ల కూడా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు సౌందర్య నిపుణులు. ఈ క్రమంలో ఆ ప్రయోజనాలు ఏంటి? సౌందర్య పోషణలో ఈ నూనెను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం! చర్మం తాజాగా : కొన్నిసార్లు చర్మం నిర్జీవంగా కనపిస్తుంటుంది. ఇలాంటప్పుడు ఒకటిన్నర చెంచా ఆలివ్ ఆయిల్?లో పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ని ఒక చుక్క వేసి బాగా కలుపుకోవాలంటున్నారు నిపుణులు. ఈ మిశ్రమాన్ని చర్మంపై రాసుకుని మృదువుగా మసాజ్? చేసుకోవాలని చెబుతున్నారు. ఇలా రోజూ రాత్రి పడుకొనే ముందు చేయడం వల్ల అలసిన చర్మం తిరిగి తాజాదనాన్ని సంతరించుకుంటుందని తెలియజేస్తున్నారు. పసుపు, ఆలివ్ నూనెను కలిపి వాడటం వలన మరింత యాంటీ ఇన్?ఫ్లమేటరీ ప్రభావం ఉంటుందని ప్రచురించింది.మొటిమల నుంచి : పసుపు వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?లో యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయంటు న్నారు సౌందర్య నిపుణులు. అవి మొటిమలు, మచ్చల్ని దూరం చేస్తాయని పేర్కొంటున్నారు. 'ఆ విషయాలే' క్షణికావేశానికి కారణాలని తెలుసా? - నియంత్రణకు నిపుణులు చెప్తున్న టిప్స్!వృద్ధాప్య ఛాయలకు చెక్ : ఈ ఎసెన్షియల్ ఆయిల్?లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. దీని కోసం నాలుగు చెంచాల బాదం నూనెలో నాలుగు



చుక్కల పసుపు ఎసెన్షియల్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలని చెబుతున్నారు. ఈ మిశ్రమాన్ని సన్నని గీతలు, ముడతలు ఉన్న చోట మృదువుగా రుద్దుకోవాలని పేర్కొంటున్నారు. ఈ టిప్స్?ను రోజూ రాత్రి పడుకొనే ముందు పాటిస్తే చక్కటి ఫలితం ఉంటుందని తెలియజేస్తున్నారు.ఈ జాగ్రత్తలు : పసుపు మొక్క వేళ్ల నుంచి తీసిన ఎసెన్షియల్ ఆయిల్?ను ఉపయోగించేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలంటున్నారు సౌందర్య నిపుణులు.ఈ నూనెగా నేరుగా చర్మం లేదా జుట్టుకు రాసుకోకూడదట. కొబ్బరి, బాదం, జొజోబా వంటి నూనెలతో కలిపి మాత్రమే వినియోగించాలంటున్నారు నిపుణులు.అలాగే దీన్ని వీలైనంత తక్కువ మోతాదులోనే ఉపయోగించాలని సూచిస్తున్నారు.ఈ నూనెను ఉపయోగించిన తర్వాత చర్మం చాలా సున్నితంగా తయారవుతుందని పేర్కొంటున్నారు. కాబట్టి, ఎండలోకి వెళ్లే వారు తప్పనిసరిగా సన్?స్క్రీన్ రాసుకోవడం మేలని సలహా ఇస్తున్నారు.
నిపుణుల సలహా మేరకే : ఈ నూనెను వాడే ముందు ఓసారి సౌందర్య నిపుణుల సలహా తీసుకోవడం మంచిదట. అలాగే, ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే, ఇది అన్ని చర్మతత్వాల వారికి సరిపడక పోవచ్చని సూచిస్తున్నారు.: ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# శివపూజకు ఉత్తమ సమయమిదే! - ఇలా పూజిస్తే జన్మజన్మల దారిద్ర్య బాధలు తొలగిపోతాయట!

"మహాశివరాత్రి" హిందువుల అతి ముఖ్యమైన పండగలలో ఒకటి. ఈ పర్వదినం పరమ శివునికి ఎంతో ప్రీతికరమైన రోజు. అందుకే, ఈ పవిత్రమైన రోజున మహాశివుడిని నిష్టగా పూజిస్తే పాపాలన్నీ తొలగిపోయి, సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని భక్తుల విశ్వాసం. అలాగే ఈ రోజున శివ భక్తులంతా ఉపవాసం ఉండడం, జాగారం చేయడంతో పాటు అర్ధరాత్రి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అయితే, ఈ సంవత్సరం మహాశివరాత్రి ఫిబ్రవరి 15, ఆదివారం వస్తోంది. మరి, ఈ సందర్భంగా మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఎలాంటి నియమాలు పాటించాలి? శివపూజకు ఉత్తమ సమయం ఎప్పుడు? వంటి వివరాలను ప్రముఖ జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్‌కుమార్ ఈవిధంగా వివరిస్తున్నారు. మహాశివరాత్రికి ఉన్న ప్రాధాన్యత ఏంటంటే? మహాశివరాత్రి రోజు అర్ధరాత్రి సమయంలో బ్రహ్మదేవుడు, విష్ణుమూర్తి మధ్యలో పరమేశ్వ రుడు ఒక అగ్ని లింగంలా ఆవిర్భవించాడని శివపు రాణం చెబుతోంది. శివరాత్రి నాడు శివుడు లింగరూపంలో ఉద్భవించడం వెనుక ఉన్న సందేశమేమిటంటే, శరీరమనే చీకటిలో ఆత్మ అనే వెలుతురును అందరూ దర్శించు కోవడం. అంటే, ఆత్మే సాక్షాత్తూ భగవత్ స్వరూపమన్న సత్యాన్ని తెలుసుకోవడం. అందుకే, మహాశివరాత్రి నాడు అందరూ ఇంట్లో దీపం పెట్టిన తర్వాత "జ్వాలాయ నమః జ్వాల లింగాయ నమః, ఆత్మాయ నమః ఆత్మలింగాయ నమః, పరమాయ నమః పరమలింగాయ నమః" అనే ఈ మూడు మంత్రాలు తప్పకుండా జపించాలంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. ఇవి జపించడం ద్వారా శివానుగ్రహం త్వరగా కలుగుతుందం టున్నారు. అలాగే, మహాశివరాత్రి రోజు అందరూ కొన్ని నియమాలు పాటించాని చెబుత న్నారు.మహాశివరాత్రి నాడు పాటించాల్సిన నియమాలు :సూర్యోదయానికి ముందే నిద్ర లేచి తలస్నానం ఆచరించాలి. అలాగే, ఈరోజు కోపం తెచ్చుకోకూడదు. ప్రశాంతంగా ఉండాలి.స్త్రీ, పురుషులు ఎవరితో మాట్లాడినా శివ శివ అని పిలవాలి. భార్యాభర్తలిద్దరూ



మాట్లాడేటప్పుడు కూడా శివ శివ అంటూనే పిలుచుకోవాలి.మహాశివరాత్రి రోజు గురువును పూజించడం కూడా చాలా మంచిది. ఎందుకంటే శివపురాణంలో "షడ్ లింగ అర్చన" అని చెప్పారు. వాటిల్లో 'ఆకార లింగం' అని ఒకటి ఉంది. ఆకార లింగం అంటే, సాక్షాత్తూ గురువు శరీరమే అని శివపురాణం విద్యేశ్వరసంహితలో చెప్పారు. కాబట్టి, శివరాత్రి రోజు ఎవరైనా గురువు పాదాలకు నమస్కరించి, ఏమైనా పండ్లు సమర్పిస్తే, సాక్షాత్తూ శివుడికి నమస్కరించి, పండ్లు సమర్పించినట్లు అవుతుందంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. అలాగే, శివానుగ్రహం కలుగుతుందంటున్నా రు.అదేవిధంగా, ఈరోజు తప్పకుండా భస్మదారణ చేయాలి. ఈ భస్మాన్ని కూడా శివపురాణం విద్యేశ్వరసంహిత ప్రకారం పురుషులైతే తడి విభూతిని ధరించాలి. స్త్రీలు అయితే పొడి విభూతిని ధరించాలి. అలాగే, గృహస్థులు మోకాళ్ల పైభాగం వరకు మాత్రమే విభూతిని ధరించాలని చెబుతోంది శివపురా ణం. అందుకే, అందరూ శివరాత్రి నాడు నుదుటి భాగం, భుజాలు, నాభి ప్రాంతం ఇలా మోకాళ్ల పై భాగం వరకు విభూతి పెట్టుకోవడం మంచి ఫలితాలను ఇస్తుందంటున్నారు.
మహాశివరాత్రి అందరూ తప్పకుండా పాటి ంచాల్సిన మరో నియమం ఉంది. అదేంటంటే, పండగ నాడు తెలుపు రంగు వస్త్రాలు ధరించడం, తెల్లని పుష్పాలతో శివ పూజ చేయడం ద్వారా పరమేశ్వరుని అనుగ్రహం త్వరగా పొందవచ్చంటున్నారు.అలాగే, నైవేద్యా లు కూడా తెల్లనివి సమర్పిస్తే శుభకరమం టున్నారు. అంటే, కొబ్బరి, కొబ్బరిఅన్నం, పాయసం వంటివి సమర్పించడం మంచిదంటు న్నారు.మహాశివరాత్రి స్పెషల్ : తెలంగాణలోని ఈ శైవక్షేత్రాల గురించి తెలుసా? - దర్శిస్తే ఎంతో పుణ్యంమహాశివుడిని ఎలా పూజించాలం టే?శివపురాణం ప్రకారం, మహాశివరాత్రి రోజు పార్థివ లింగ పూజ చేయడం ఉత్తమ ఫలితాలను ఇస్తుదంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు. పార్థివ లింగ పూజ అంటే, మట్టితో చేసి శివలింగాన్ని పూజించడం. ఆవు నెయ్యి కలిపిన మట్టితో చేసిన శివలింగం అయితే ఇంకా చాలా మంచిదంటున్నారు.మట్టి శివలింగానికి అభిషేకం, పూజ పూర్తి అయ్యాక మరుసటి రోజు లేదా ఆ తర్వాత రోజు ఇలా ఎప్పుడైనా సరే మీకు వీలైనప్పుడు ఆ శివలింగాన్ని నదిలో లేదా పారే నీళ్లలో నిమజ్జనం చేయాలి. లేదా అభిషేకం చేస్తే శివానుగ్రహం తొందరగా లభిస్తుందని చెబుతు న్నారు. అలాగే, ఈ టైమ్?లో చేసే పూజలు అత్యంత శుభ ఫలితాలను ఇస్తాయంటున్నారు జ్యోతిష్యులు మాచిరాజు కిరణ్ కుమార్.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవ చ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.పార్వతీదేవి స్వయంగా ప్రతిష్ఠించిన శివలింగం– ఎక్కడ

# శ్రేయస్ అయ్యర్ కౌన్సిల్ భారీ షాక్

పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు గట్టి షాక్ తగిలింది. ఐపీఎల్ 2026 సీజన్‌ను పంజాబ్ కింగ్స్ విజయంతో బోణీ కొట్టింది. గుజరాత్ టైటాన్స్ పై 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే.. గెలుపు జోష్‌లో ఉన్న పంజాబ్ జట్టుకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ పెద్ద షాక్ ఇచ్చింది. ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 3 వికెట్ల తేడాతో నెగ్గింది. అయితే ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా అయ్యర్‌కు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ భారీ జరిమానా విధించింది. కాగా, ఈ సీజన్ లో జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్.. తొలి ప్లేయర్ గా శ్రేయస్ నిలిచారు. ముల్లాన్‌పూర్ న్యూ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు స్లో ఓవర్ రేట్ కొనసాగించింది. అయితే దీన్ని తొలి తప్పిదంగా భావిస్తూ, ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 2.2ను ఉల్లంఘించినందుకు పంజాబ్ ఓఅయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా పడింది" అని ఐపీఎల్ కమిటీ అధికారిక ప్రకటన విడుదల చేసింది. వ్యక్తిగతంగా చూస్తే శ్రేయస్ అయ్యర్‌కు ఈ మ్యాచ్ పెద్దగా కలిసిరాలేదు. తొలుత ఫీల్డింగ్ చేస్తున్న సమంలో చెయ్యి నొప్పితో ఇబ్బంది పడ్డాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు తన టీమ్ మేట్ కూపర్ కానోలీ కొట్టిన షాట్ నేరుగా అయ్యర్ చేతికి తగలడంతో నొప్పితో విలవిలలాడాడు. క్రీజులో ఉన్నంత సేపు ఇబ్బంది పడుతూ కేవలం 11 బంతుల్లో 18 పరుగులు మాత్రమే చేసి అవుట్ అయ్యాడు. అయితే, మ్యాచ్ గెలిచాం కదా అని ఊపిరి పీల్చుకునే లోపే, ఇప్పుడు ఏకంగా 12 లక్షల రూపాయల జరిమానా పడటంతో అయ్యర్ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది. ఈ సీజన్ లో ఓ జట్టు స్లో ఓవర్ రేట్ కొనసాగించడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో కొత్త సీజన్‌లో జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్‌గా అయ్యర్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. ఇక ఇది తొలి తప్పిదం కావడంతో రూ.12 లక్షల ఫైన్ పడింది. ఒకవేళ ప్రస్తుత సీజన్‌లోనే ఇది మళ్లీ రిపీటైతే కెప్టెన్?కు రూ.24 లక్షల జరిమానా విధిస్తారు. అలాగే జట్టులోని ప్లేయర్ల ఫీజులో కూడా కోత పెడతారు. ఐపీఎల్ ప్రవర్తనా



నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం, స్లో ఓవర్ రేట్ నిబంధనను ఉల్లంఘించినందుకు ఈ జరిమానా విధించినట్లు వెల్లడించారు. పంజాబ్ ఈ సీజన్‌లో మరోసారి ఇదే తప్పి దానికి పాల్పడితే.. అప్పుడు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ జరిమానా డబుల్ కావడంతో పాటు జట్టులోకి ఆటగాళ్లు అందరికి కూడా పెనాల్టీ పడుతుంది.

# ఫ్రీ ఐపీఎల్ టికెట్లు -లింక్ షేర్ చేసిన బెంగళూరు పోలీసులు..




ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఐపీఎల్ నడుస్తోంది. ముఖ్యంగా యూత్, క్రికెట్ ఫ్యాన్స్ ఐపీఎల్ టికెట్ల కోసం ఎగబడుతున్నారు. దీంతో వేసవి వేడిని కూడా తట్టుకుని స్టేడియాలు కిటకిటలాడు తున్నాయి. ఈ నేపథ్యంలో ఐపీఎల్ టికెట్లను ఉచితంగా పంపిణీ చేసే ఆఫర్లు కూడా రెట్టల్లో కనిపిస్తున్నాయి. ఇదే క్రమంలో తాజాగా బెంగళూరు పోలీసులు కూడా ఫ్రీ ఐపీఎల్ టికెట్లు అంటూ ఎక్స్ లో ఓ పోస్టు పెట్టారు. దీంతో అభిమానులు ఫ్రీ టికెట్ల కోసం ఎగబడ్డారు. బెంగళూరు పోలీసులు పెట్టిన ట్వీట్ లో ఓ లింక్ పెట్టారు. ఫ్రీ ఐపీఎల్ టికెట్లు కావాలంటే సదరు లింక్ ను క్లిక్ చేయాల్సి ఉంటుంది. వాస్తవానికి సైబర్ నేరాల కాలంలో ఏదైనా తెలియని లింక్ క్లిక్ చేయొద్దంటూ చెప్పే పోలీసులే స్వయంగా ఈ లింక్ క్లిక్ చేయమని సూచించడంతో అభిమానులు ఉచిత టికెట్ల కోసం భారీ ఎత్తున ఆ లింక్స్ ను క్లిక్ చేస్తున్నారు. అయితే అక్కడే ఓ ట్విస్ట్ ఉంది. ఈ లింక్ క్లిక్ చేసిన వారికి మాత్రం ఆ ట్విస్ట్ తెలుస్తుంది. ఆ లింక్ క్లిక్ చేసిన వారికి టిక్కెట్ బుకింగ్ పేజీకి బదులుగా, యూజర్లు ఓ డిజైనర్ స్క్రీన్ లోకి వెళ్తున్నారు. దానిపై "ఏప్రిల్ ఫూల్, మిమ్మల్ని ఆటపట్టించారు!" అని రాసి ఉంది.

ఇది ఒక హానిచేయని జోక్ అని, ఇందులో ఎలాంటి మాల్‌వేర్ లేదని ఆ పేజీలో పోలీసులు తెలిపారు. ఇంకాస్త కిందకు స్క్రోల్ చేస్తే.. ఈ ప్రచారం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఒక వివరణాత్మక డిజిటల్ భద్రతా మార్గదర్శి అని తెలుస్తోంది. ఫిషింగ్ లింకులు, నకిలీ ఆఫర్లు, ఆన్‌లైన్ మోసాలు సర్వసాధారణంగా మారుతున్న ఈ కాలంలో సురక్షితంగా ఉండటానికి ఆచరణాత్మక చిట్కాలను అందిస్తూ, ఆ పేజీలో "ఆన్‌లైన్‌లో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు" అనే శీర్షికతో ఒక విభాగం పెట్టారు. దీనిపై నెట్లో మిశ్రమ స్పందన వస్తోంది.

# ఇచ్చే డబ్బులు చాలట్లేదు- అందుకే గుడ్ బై చెప్పా: స్టార్ ప్లేయర్

ఐపీఎల్ 2026 సీజన్ రానురాను రసవత్తరంగా మారుతోంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ముగిశాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ విజయం సాధించాయి. తమ ప్రత్యర్థులను చిత్తు చేశాయి. నేడు అయిదో మ్యాచ్ జరుగనుంది. లక్నో సూపర్ జెయింట్స్, ఢిల్లీ కేపిటల్స్ తలపడనున్నాయి. లక్నో స్టేడియం దీనికి వేదిక. ఈ సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఈ పరిస్థితుల సన్ రైజర్స్ హైదరాబాద్ మాజీ ప్లేయర్, ఆస్ట్రేలియాకు చెందిన స్పిన్నర్ ఆడమ్ జంపా తెరమీదికి వచ్చాడు. ఈ ఐపీఎల్ నుండి ఎందుకు తప్పుకున్నాడో వివరించాడు. దీనికి గల కారణాలను వెల్లడించాడు. తన బౌలింగ్ నైపుణ్యానికి అనుగుణంగా పారితోషికం లేకపోవడం, ఐపీఎల్ రెండు నెలల పాటు ఆడాల్సి రావడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నానని తెలిపాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ విడుదల చేయడంతో జంపా గత ఏడాది మినీ వేలంలో పాల్గొనలేదు.

జంపా అయిదు ఐపీఎల్ సీజన్లు ఆడాడు. 2016 నుండి నాలుగు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 22 మ్యాచ్‌లకు మాత్రమే పరిమితం అయ్యాడు. ఏ ఐపీఎల్ టీమ్‌లోనూ రెగ్యులర్



సభ్యుడు కాలేకపోయాడు. గత ఏడాది మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ అతన్ని 2.40 కోట్ల రూపాయలకు కొనుగోలు చేయడం.. అతని అత్యధిక ఆదాయం. సన్ రైజర్స్ అతన్ని విడుదల చేశాక ఐపీఎల్ వేలానికి దూరం అయ్యాడు. ఇందులో పాల్గొనలేదు. దీనికి గల కారణాలను తాజాగా ఏఆర్ వై పాడ్‌కాస్ట్‌లో వెల్లడించాడు. ఈ ఏడాది ఐపీఎల్ నుండి తప్పుకున్నానని, తన ఆట తీరు, నైపుణ్యానికి అనుగుణంగా, తోటి ప్లేయర్ల మాదిరిగా ఐపీఎల్ లో డబ్బు లభించట్లేదని చెప్పాడు. పైగా రెండు నెలల పాటు సుదీర్ఘంగా ఈ టోర్నమెంట్ ను ఆడాల్సి వస్తోందని, అన్ని రోజుల పాటు ఐపీఎల్ కు కేటాయించడం తనకు సరైనదిగా అనిపించలేదని జంపా వివరించాడు. ఐపీఎల్‌కు దూరంగా ఉన్నప్పటికీ, జంపా ప్రస్తుతం పాకిస్తాన్ సూపర్ లీగ్ లో ఆడుతున్న విషయం తెలిసిందే. కరాచీ కింగ్స్‌కు ప్రాతినిధ్యాన్ని వహిస్తోన్నాడు. ఈ జట్టుకు డేవిడ్ వార్నర్ కెప్టెన్ గా వ్యవహరిస్తోన్నాడు. పీఎస్ఎల్ వేలంలో కరాచీ కింగ్స్ అతన్ని 4.5 కోట్ల పాకిస్తాన్ కరెన్సీకి కొనుగోలు చేసింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు 1.51 కోట్ల రూపాయలకు సమానం. ఐపీఎల్ నుండి బ్రేక్ తీసుకోవాలనుకున్నానని, నెల రోజుల కిందట పీఎస్ఎల్ ఆఫర్ వచ్చిందని గుర్తు చేశాడు.

ఐపీఎల్ చరిత్రలో అత్యుత్తమ స్పిన్ బౌలింగ్ రికార్డులను సాధించాడు ఆడమ్ జంపా. 2016లో నాలుగు ఓవర్లకు 19 పరుగులు మాత్రమే ఇచ్చి ఆరు వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నమెంట్‌లో ఆరు వికెట్ల హాల్ సాధించిన ఏకైక స్పిన్నర్ అతనే. 2016లో తన తొలి ఐపీఎల్ సీజన్‌లో విశాఖపట్నంలో రైజింగ్ పుణె సూపర్ హైదరాబాద్‌పై ఈ ఘనత సాధించాడు


# అర్ష్‌దీపా.. ఏంట్రా ఇది ఇలా చేశావ్



టీ20 ఫార్మాట్‌లో ది బెస్ట్ అనిపించుకున్న బౌలర్లలో ఒకడు అర్ష్‌దీప్ సింగ్. ఈ ఐపీఎల్ సీజన్ లో మాత్రం అతనికి శుభారంభం లభించలేదు. మంగళవారం రాత్రి చండీగఢ్ ముల్లాన్ పూర్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ తో జరిగిన తొలి మ్యాచ్‌లో ధారాళంగా పరుగులు సమర్పించుకున్నాడు. ఏకంగా తన నాలుగు ఓవర్ల కోటాలో 42 పరుగులు ఇచ్చుకున్నాడు. అతని బౌలింగ్ ఎకానమీ రేటు 10కి పైమాటే. పైగా ఒక్క వికెట్ కూడా దక్కించు కోలేకపోయాడు. ఏకంగా తొమ్మిది ఎక్స్ ట్రా పరుగులు ఇచ్చుకోవడం అర్ష్ దీప్ సింగ్ పై ట్రోలింగ్ కు దారి తీసింది. ఒకటిన్నర ఓవర్ అధికంగా వేసినట్టయిందతనికి. ఇందులో ఎనిమిది వైడ్లు, ఒక నో బాల్ ఉన్నాయి. ఈ మ్యాచ్‌లో అర్ష్‌దీప్‌కు ఒక్క వికెట్ కూడా దక్కలేదీ పంజాబ్ జట్టులో అత్యంత ఖరీదైన బౌలర్‌కు. తొలి మ్యాచ్‌లోనే అవాంఛిత రికార్డును నమోదు చేసుకున్నాడు. ఏ బౌలర్ కూడా తన పేరు మీద కోరుకోని విధంగా, ఐపీఎల్ చరిత్రలోనే సుదీర్ఘ ఓవర్ వేసిన బౌలర్‌గా నిలిచా. ఇది ఒక చెత్త రికార్డుగా అతని ఖాతాలో చేరింది.

అర్ష్‌దీప్ సింగ్ తన మొదటి మూడు ఓవర్లలో 30 పరుగులు ఇచ్చుకున్నప్పటికీ పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ అతనిపై నమ్మకం ఉంచి చివరి ఓవర్ బంతి అప్పగించాడు. అప్పటికే తీవ్ర ఒత్తిడిలో అర్ష్ దీప్ లైన్ అండ్ లెంగ్త్ కోల్పోయాడీ చివరి ఓవర్ లో. ఆ ఓవర్ లో నాలుగు వైడ్లు, ఒక నో బాల్ వేశాడు. ఈ ఎక్స్ ట్రాల కారణంగా ఆరు బంతుల్లో ముగియాల్సిన ఆ ఓవర్‌లో మొత్తం 11 బంతులు వేయాల్సి వచ్చింది. ఈ ఓవర్‌లో అర్ష్‌దీప్‌కు వికెట్ లభించినా, అది నో బాల్ కావడంతో నిరాశ ఎదురైంది. 20వ ఓవర్‌లోని నాలుగో బంతికి రాహుల్ తెవాటియా వికెట్ పడగొట్టాడు. విజయ్ కుమార్ వైశాఖ్ క్యాచ్ పట్టినా బౌన్సర్ కారణంగా అంపైర్ నో బాల్‌గా ప్రకటించారు. అప్పటికే రెండు బౌన్సర్లు సంధించాడు అర్ష్ దీప్. అది మూడోది కావడంతో నో బాల్ ఇవ్వాల్సొచ్చింది. దీంతో తెవాటియా బతికిపోయాడు. ఓవర్‌లోని చివరి బంతిని అంపైర్ నిర్ధారించబడింది.

# తక్కువ పన్ను కట్టే ట్రిక్ ఇదే ఏ పన్ను విధానం మీకు లాభం




నేటి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమైన వేళ పన్ను చెల్లింపుదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ముఖ్యంగా మధ్యతరగతి ఆదాయ వర్గాలను ఆకట్టుకునేలా 'కొత్త పన్ను విధానాన్ని' మరింత సరళీకరించింది. ఇకపై రూ. 12 లక్షల వార్షిక ఆదాయం వరకు ఎటువంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. జీతగాళ్లకు ఇచ్చే రూ. 75,000 ప్రామాణిక మినహాయింపును కూడా కలిపితే, ఏకంగా రూ. 12.75 లక్షల వరకు ఆదాయంపై 'సున్నా' పన్ను వర్తిస్తుంది. కొత్త పన్ను విధానంలో ప్రవేశపెట్టిన 'మార్జినల్ రిలీఫ్' అనేది పన్ను చెల్లింపుదారులకు ఒక రక్షణ కవచం లాంటిది. సాధారణంగా మీ ఆదాయం పరిమితి కంటే కొంచెం పెరిగినా పన్ను భారం భారీగా పెరుగుతుంది. కానీ ఈ మార్జినల్ రిలీఫ్ వల్ల, మీ ఆదాయం రూ. 12 లక్షల కంటే ఎంత అదనంగా పెరిగిందో, పన్ను కూడా ఆ పెరిగిన మొత్తానికి మించకుండా ఉంటుంది ఉదాహరణకు: మీ పన్ను చెల్లించదగిన ఆదాయం రూ. 12.35 లక్షలు అనుకుందాం. పాత లెక్కల ప్రకారం పన్ను రూ. 65,250 వచ్చేది. కానీ మార్జినల్ రిలీఫ్ పుణ్యమా అని ఆ పన్ను ఇప్పుడు కేవలం రూ. 35,000కే పరిమితమవుతుంది. అంటే ఆదాయం పెరిగినంత వేగంగా పన్ను భారం పెరగదు. పన్ను ఆదా విషయంలో వర్తించదు.

# తొలి మ్యాచ్ లోనే సెన్సేషన్, ఎవరీ కూపర్ కనోలీ సూర్యవంశీని డామినేట్ చేస్తూ..

కొత్త హీరో తెర మీదకు వచ్చాడు. అసలు సిసలైన టీ20 మజాను అందించాడు. నిజమైన టీ20 క్రికెట్ సూపర్ హీరోగా నిలిచాడు. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీని డామినేట్ చేస్తూ విశ్వరూపం ప్రదర్శించాడు. ఇప్పుడు క్రికెట్ ఫ్యాన్స్ అందరూ వెతుకుతున్న పేరు కూపర్ కనోలీ. ఐపీఎల్ లో పంజాబ్ తరపున బ్యాటింగ్ చేసిన ఈ యువ ఆల్ రౌండర్ రాత్రికి రాత్రే సంచలనంగా మారిపోయాడు. అసలు ఇంతకీ ఎవరీ కూపర్ కనోలీ. 22 ఏళ్ల ఈ యువ సంచలనాన్ని పాంటింగ్ ఏరి కోరి ఎంపిక చేయటం వెనుక కారణం ఏంటి..

ఐపీఎల్ 2026 సీజన్ ఉత్సాహంతో పాటు ఉత్కంఠగా కొనసాగుతోంది. న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 3



వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఓ వైపు వర్షం.. మరోవైపు వికెట్లు పడుతున్నప్పటికీ ఒంటరి పోరాటం చేసి జట్టుకు విజయాన్ని అందించాడు పంజాబ్ ఓపెనర్ కూపర్ కనోలీ. అంరంగేట్రంలోనే పంజాబ్ తరఫున 44 బంతుల్లో 72 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి అదరహో అనిపించాడు. ప్రస్తుతం కూపర్ కనోలీ క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాడు. కూపర్ కనోలీ ఆస్ట్రేలియా క్రికెటర్. ఈ 22 ఏళ్ల యువ ఆల్‌రౌండర్.. ఆసీస్ క్రికెట్ జట్టు తరఫున మూడు ఫార్మాట్లలో అద్భుత ప్రదర్శనలు చేశాడు. ఐపీఎల్ 2026 వేలంలో పంజాబ్ కింగ్స్ అతడిని రూ.3 కోట్లకు కొనుగోలు చేసింది. కనోలీ 2022 అండర్-19 వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. బిగ్ బాష్ లీగ్ 2022-23 ఫైనల్లో పెర్త్ స్కార్చర్స్ తరఫున కేవలం 11 బంతుల్లో 25 పరుగులు చేసి జట్టుకు టైటిల్ అందించాడు. అలాగే 2023-24 షెఫీల్డ్ షీల్డ్ ఫైనల్లో తన ఫస్ట్ క్లాస్ అరంగేట్రంలోనే 90 పరుగులు చేసి వెస్టర్న్ ఆస్ట్రేలియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. గత ఏడాది శ్రీలంకపై టెస్ట్ అరంగేట్రం కూడా చేశాడు. అదనంగా 8 వన్డేలు, 11 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన అనుభవం కనోలీకి ఉంది. గుజరాత్ టైటాన్స్‌పై మ్యాచ్‌లో కానోలీ అద్భుత ఇన్నింగ్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. కంటే ముందు ఆడిన గత ఐదు టీ20 మ్యాచ్‌ల్లో అతను చేసింది కేవలం 15 పరుగులు మాత్రమే.

పైగా అంతర్జాతీయ టీ20ల్లో నూ అతని ట్రాక్ రికార్డ్ అంత గొప్పగా ఏమీ లేదు.

# భారీ లాభాల్లో స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 1,186 పాయింట్లు, నిఫ్టీ 348 పాయింట్లు లాభం




భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల బాటలో నడిచాయి. సెన్సెక్స్, నిఫ్టీ భారీగా లాభపడ్డాయి. సెన్సెక్స్ 1186.77 పాయింట్లు (1.65 శాతం) లాభపడి 73,134.32 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 కూడా 348 పాయింట్లు (1.56 శాతం) లాభపడి 22 ,679.40 పాయింట్ల వద్ద ముగిసింది. కొత్త ఆర్థిక సంవత్సరం మొదటి రోజు మార్కెట్లు లాభాలబాటలో నడవడం ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచింది. ఇరాన్ వార్‌ను త్వరలోనే ముగిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం మార్కెట్ వర్గాలకు కలిసొచ్చింది.

బ్యాంకింగ్, కెమికల్స్, మీడియా, మెటల్స్ షేర్లు ఈ రోజు లాభాల్లో కొనసాగాయి. బుధవారం ఉద యం ప్రారంభం నుంచే స్టాక్ మార్కెట్ లాభాల్లో నడిచింది. ఒక దశలో సెన్సెక్స్ ఏకంగా 1850.51 పాయింట్లు పెరిగి 73,801.07 వద్ద, నిఫ్టీ 563.95 పాయిట్లు పెరిగి 22,895.35 వద్ద కొనసాగింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 94.70 వద్ద కొనసాగుతోంది. హెచ్‌డీఎఫ్‌సీ షేర్లు 2 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు 1.6 శాతం, లార్సన్ అండ్ టర్బో షేర్లు 3.4 శాతం పెరిగాయి. ఇక ఇండిగో ఎయిర్‌లైన్స్ షేర్లు ఏకంగా 6.7 శాతం పెరగడం విశేషం.

# దేశమంతటా యూపీఐ సేవలకు తీవ్ర అంతరాయం.. ఇబ్బందులు ఎదుర్కొన్న యూజర్స్

దేశంలో డిజిటల్ చెల్లింపు సేవలకు బుధవారం తీవ్ర అంతరాయం ఏర్పడింది. యూపీఐ ప్లాట్‌ఫామ్స్ ద్వారా లావాదేవీలు చేసేందుకు ప్రయత్నించిన అనేక మంది వినియోగదారులు ట్రాన్సెక్షన్‌లు సరిగా జరుగక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవల్లో సమస్య ఎక్కువగా కనిపించింది. ఔటేజ్ ట్రాకింగ్ ప్లాట్‌ఫామ్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఒక్కసారిగా ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఒక్క ఎస్‌బీఐ ఖాతాదారుల నుంచే 500కు పైగా ఔటేజ్ రిపోర్టులు రాగా.. యూకో బ్యాంకుకు సంబంధించి దాదాపు 40 ఫిర్యాదులు నమోదయ్యాయి. న్యూఢిల్లీ, ముంబై, బెంగళూరు, జైపూర్, పుణె వంటి ప్రధాన నగరాలతోపాటు కోల్‌కతా, గువాహటి, చెన్నై నుంచి కూడా వినియోగదారులు లావాదేవీలు విఫలమయ్యాయని ఫిర్యాదులు వచ్చాయి. ఈ సమస్యపై చాలామంది ఎక్స్ వేదికగా తమ అసహనాన్ని వ్యక్తంచేశారు. కొందరి లావాదేవీలు మధ్యలోనే ఆగిపోగా, మరికొందరి యూపీఐ యాప్‌లు పూర్తిగా లోడ్ కాలేదు. అయితే ఈ అంతరాయంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. షెడ్యూల్ ప్రకారం చేపట్టిన నిర్వహణ పనుల సమయాన్ని ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటల వరకు పొడిగించినట్లు తెలిపింది. ఈ సమయంలో యూపీఐ, ఐఎంపీఎస్, యోనో, ఇంటర్నెట్ బ్యాంకింగ్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవల్లో అంతరాయం కలుగవచ్చని పేర్కొన్నది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, వినియోగదారులు యూపీఐ లైట్, ఈ-రూపీ (సీబీడీసీ) యాప్, ఏటీఎం




సేవలను ప్రత్యామ్నాయంగా వాడుకోవాలని సూచించింది.

# వంద దేవుళ్లు సాంగ్.. విజయ్ ఆంటోనీ, స్వాసిక 'ఇది కలనో' సాంగ్



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విజయ్ ఆంటోని. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ శశి డైరెక్షన్‌లో నటించిన చిత్రం బిచ్చగాడు. ఈ మూవీ బాక్సాఫీస్ ఏ రేంజ్‌లో షేక్ చేసిందో తెలిసిందే. తాజాగా ఈ ఇద్దరి కాంబోలో వస్తోన్న మూవీ 'వంద దేవుళ్లు'. ఈ చిత్రం నుంచి ఇది కలనో సాంగ్ విడుదల చేశారు. భాష్య శ్రీ రాసిన ఈ పాటను శిభి శ్రీనివాసన్, శిరీష భాగవతుల వాయిస్ అందరినీ ఇంప్రెస్ చేసేలా సాగుతుంది.

ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. రైతు సమస్యల చుట్టూ తిరిగే బలమైన సామాజిక సందేశంతో వస్తోన్న ఈ మూవీలో స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి భాష్య శ్రీ డైలాగ్ రైటర్‌గా కూడా పనిచేస్తున్నాడు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

# అమెరికా ఇరాన్ ఉద్రిక్తతల ప్రభావం.. అల్లు అర్జున్ అట్లీ మూవీ షూటింగ్‌కు బ్రేక్



పాన్ ఇండియా స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ సైన్స్ ఫిక్షన్ మూవీపై అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం పడినట్టు తెలుస్తోంది. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ చిత్రానికి తాత్కాలికంగా షెడ్యూల్ మార్పులు చోటుచేసుకున్నాయి. హాలీవుడ్ స్థాయి సాంకేతిక నిపుణులతో అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఇప్పటికే ముంబైలో వేసిన భారీ సెట్స్‌లో కొంత భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇక తదుపరి షెడ్యూల్‌ను దుబాయ్‌లో ప్లాన్ చేశారు. అల్లు అర్జున్ పుట్టినరోజు (ఏప్రిల్ 8) తర్వాత అక్కడ షూటింగ్ ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నారు.

అయితే, ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు గల్ఫ్ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో గల్ఫ్ దేశాల్లో భద్రతా సమస్యలు, విమాన సర్వీసుల అంతరాయం వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. పలు వ్యాపార కార్యకలాపాలు కూడా మందగించాయి. ఈ పరిస్థితుల్లో దుబాయ్‌లో షూటింగ్ నిర్వహించడం కష్టసాధ్యంగా మారడంతో, చిత్ర బృందం ఆ షెడ్యూల్‌ను తాత్కాలికంగా రద్దు చేసినట్లు సమాచారం. యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు వేచి చూడాలా లేదా కొత్త లొకేషన్ ఎంపిక చేయాలా అనే అంశంపై మేకర్స్ ఆలోచనలో ఉన్నారు. గత కొంతకాలంగా అంతర్జాతీయ పరిస్థితులు భారత సినీ పరిశ్రమపై కూడా ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాల్లో భారీ మార్కెట్ ఉన్న తెలుగు సినిమాలకు ఇది కొంత ఆందోళన కలిగిస్తోంది. ఇప్పుడు అదే ప్రభావం నేరుగా భారీ ప్రాజెక్ట్‌ల షూటింగ్‌లపై పడటం గమనార్హం.

అల్లు అర్జున్ అట్లీ సినిమా వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కూడా చర్చనీయాంశంగా మారింది

# 'రాకాస' ప్రమోషన్స్‌లో బిజీగా నిహారిక.. అఖిల్‌తో షార్ట్ ఫిలిం అలా ఆగిపోయింది...



మెగా కుటుంబానికి చెందిన నటి, నిర్మాత నిహారిక కొణిదెల ప్రస్తుతం తన నిర్మాణంలో వస్తున్న 'రాకాస' సినిమా ప్రమోషన్స్‌తో ఫుల్ బిజీగా ఉంది. 'కమిటీ కుర్రోళ్లు' వంటి విజయవంతమైన చిత్రానంతరం పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఆమె నిర్మిస్తున్న రెండో చిత్రమిది. మానస శర్మ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించారు. ఏప్రిల్ 3న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రచార కార్యక్రమాలన్నింటినీ తన భుజాలపై వేసుకుని ముందుకు తీసుకెళ్తున్న నిహారిక, తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ప్రారంభ రోజుల్ని గుర్తు చేసుకుంది. నాగబాబు కుమార్తెగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఆమె, ముందుగా బుల్లితెరపై యాంకర్‌గా కెరీర్ ప్రారంభించి, ఆ తర్వాత హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది. 2016లో వచ్చిన 'ఒక మనసు' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. అయితే హీరోయిన్‌గా మారే ముందు తాను చేసిన షార్ట్ ఫిల్మ్స్ గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ప్రస్తుతం హీరోగా రాణిస్తున్న విశ్వక్ సేన్‌తో కలిసి 'టర్మ్స్ అండ్ కండిషన్స్' అనే షార్ట్ ఫిల్మ్ చేయాల్సి ఉందని, కానీ అది ఒక పాటతోనే ఆగిపోయిందని తెలిపింది. అది పూర్తవ్వకపోవడం మాకు మంచిదే అయ్యింది. అప్పట్లో సోషల్ మీడియా ఇంతగా ఉండి ఉంటే, నేను అలాంటి షార్ట్ ఫిల్మ్స్ చేసేదాన్నో కాదో తెలియదు అంటూ నవ్వుతూ చెప్పింది. అలాగే అఖిల్ అక్కినేనితో కలిసి చేసిన మరో షార్ట్ ఫిల్మ్ గురించి కూడా ప్రస్తావించింది. దానికి ఎస్.ఎస్. కార్తికేయ దర్శకత్వం వహించగా, ఆ షార్ట్ ఫిల్మ్‌ను దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి చూపించగా, "ఇది రిలీజ్ చేయకపోతే బెటర్" అని చెప్పారని వెల్లడించింది. అది తన మొదటి షార్ట్ ఫిల్మ్ అని, ఆ సమయంలో యాక్టింగ్‌పై ఉన్న ప్యాషన్‌తో ఏది వచ్చినా చేసేదాన్నని తెలిపింది. విశ్వక్ సేన్‌తో తన పరిచయం గురించి చెబుతూ, ఒక కామన్ ఫ్రెండ్ ద్వారా ఆ షార్ట్ ఫిల్మ్ అవకాశం వచ్చిందని చెప్పింది. ఆ సమయంలో ఎలాంటి ప్రెషర్ లేకుండా, ఫ్రీగా ఎంజాయ్ చేస్తూ పని చేసేవాళ్లం. ఇప్పుడు చూస్తే అవి కాస్త క్రింజ్‌గా అనిపిస్తాయి కానీ, అప్పట్లో చాలా ఫన్‌గా అనిపించేది అని చెప్పింది. ఇక 'రాకాస' సినిమాపై నిహారిక భారీ ఆశలు పెట్టుకుంది.

# 'ఫౌజీ' చిత్రం కోసం నటీనటుల కష్టాలు.. 30 కేజీల గొలుసులతో షూటింగ్ చేస్తున్న ప్రభాస్ టీమ్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ది రాజా సాబ్' తర్వాత ఆయన ఫోకస్‌ను కల్కి 2, స్పిరిట్, అలాగే ఫౌజీ వంటి భారీ సినిమాలపై పెట్టారు. ఒకేసారి మూడు ప్రాజెక్ట్‌ల షూటింగ్‌లతో ఫుల్ బిజీగా గడుపుతున్న ప్రభాస్ షెడ్యూల్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ఫౌజీ' సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 1940ల బ్రిటిష్ ఇండియా నేపథ్యంలో సాగే సోల్జర్ స్టోరీగా ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తు న్నారు. మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాలో ఇన్‌ఫ్లూ యెన్సర్ ఇమాన్ ఇస్మాయిల్ హీరోయిన్‌గా పరిచయం అవుతోంది. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని 'బలగం' ఫేమ్ మైమ్ మధు వెల్లడించారు.

ఓ మీడియా పోడ్‌కాస్ట్‌లో మాట్లాడిన ఆయన .. ఫౌజీ సినిమాలో నేను నటిస్తున్నాను. ఇది ఖచ్చితంగా చరిత్ర సృష్టించే సినిమా అవుతుంది. సెట్స్‌లోకి వెళ్లిన ప్రతిసారి కొత్త ప్రపంచంలోకి వెళ్లిన ఫీలింగ్ వస్తుంది. అయితే షూటింగ్ సమయంలో మాకు 30 కేజీల గొలుసులు వేసి యాక్ట్ చేయిస్తున్నారు అని చెప్పారు. ఈ విషయం బయటకు రావడంతో అభిమానులు ఆశ్చర్యపోతున్నారు. సినిమాలో రియలిస్టిక్ ఫీల్ కోసం దర్శకుడు ఈ స్థాయి కష్టాన్ని నటీనటుల నుంచి తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ప్రభాస్ ఒక పవర్‌ఫుల్ సోల్జర్ పాత్రలో కనిపించనున్నారు. యాక్షన్‌తో పాటు ఎమోషన్‌కు కూడా పెద్ద పీట వేస్తున్నట్లు సమాచారం. డైరెక్టర్ హను రాఘవపూడి విజన్, సినిమాటోగ్రఫీ ఈ చిత్రాన్ని మరింత గ్రాండ్‌గా నిలబెడతాయని చిత్ర బృందం చెబుతోంది. 'ఫౌజీ'లో పలువురు సీనియర్ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జయప్రద, అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, భాను చందర్, రాహుల్ రవీంద్రన్, ప్రవీణ్ దాచారం, చైత్ర జె. ఆచర్ తదితరులు ఈ సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా సాగుతుండగా, ఈ చిత్రాన్ని దసరా సందర్భంగా విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. షూటింగ్ మధ్యలో వచ్చిన చిన్న బ్రేక్‌ను వినియోగించుకుని ప్రభాస్ ఇటలీకి వెకేషన్‌కు వెళ్లి తిరిగి షూటింగ్‌లో పాల్గొననున్నారు.

# మళ్లీ రాణిగా రాబోతున్న కంగనా.. త్వరలోనే 'క్వీన్ 2' షురూ


బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన చిత్రం 'క్వీన్'. వికాస్ బల్ దర్శకత్వంలో 2013లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ అందుకోవడమే కాకుండా కంగనాకు నేషనల్ అవార్డును తెచ్చిపెట్టింది. ఒక సాధారణ అమ్మాయి తన పెళ్లి రద్దయ్యాక ఒంటరిగా హనీమూన్‌కు వెళ్లి, అక్కడ తనను తాను ఎలా ఆవిష్కరించుకుంది అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సూపర్ హిట్ చిత్రానికి సీక్వెల్ రాబోతున్నట్లు బాలీవుడ్ మీడియా వర్గాల నుంచి వార్తలు వస్తున్నాయి.

తాజాగా రాబోతున్న ఈ సీక్వెల్‌లో కంగనా రనౌత్ మరోసారి 'రాణి' పాత్రలో అలరించడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. మొదటి భాగంలో రాణి ప్యారిస్, ఆమ్‌స్టర్‌డ్యామ్ వంటి యూరప్ నగరాల్లో పర్యటిస్తే, ఈ 'క్వీన్ 2' చిత్రంలో ఆమె ప్రయాణం మన



దేశంలోని వివిధ మెట్రో నగరాల చుట్టూ సాగనుందని బాలీవుడ్ మీడియా వర్గాల సమాచారం. మొదటి భాగాన్ని అద్భుతంగా తెరకెక్కించిన దర్శకుడు వికాస్ బహ్ల్ ఈ సీక్వెల్‌కు కూడా దర్శకత్వం వహించబోతున్నారు. ఈ సినిమాలో కంగనా మినహా పాత నటీనటులు ఎవరూ ఉండరని, ఎక్కువ శాతం కొత్త థియేటర్ ఆర్టిస్టులను ఎంపిక చేసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న కంగనా ఈ సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకంగా డేట్స్ కేటాయించినట్లు సమాచారం. ముంబైలో వేసిన ప్రత్యేక సెట్‌లో ఏప్రిల్ నెలాఖరు నుంచి షూటింగ్ ప్రారంభం కానుందని, దాదాపు మూడు నెలల్లోనే ఈ సినిమాను పూర్తి చేసేలా చిత్ర యూనిట్ చేయబోతున్నట్లు టాక్.

# డబ్బింగ్ సినిమాతో తమిళంలో రజనీకాంత్ రికార్డులను బద్ధలు కొట్టిన రాజశేఖర్



తెలుగులో అగ్ర కథానాయకులు చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ తర్వాత స్థానంలో రాజశేఖర్ ఉండేవారు. ఒకానొక సమయంలో టాప్ స్థానానికి కూడా దూసుకువచ్చి చిరంజీవితో పోటీపడ్డారు. అటువంటి యాంగ్రీ యంగ్ మేన్ రాజశేఖర్ కేవలం ఒక డబ్బింగ్ సినిమా ద్వారా తమిళంలోకి వెళ్లి, రజనీకాంత్ రికార్డులను బద్ధలుకొట్టేసి సంచలన రికార్డులను సాధించారు. తెలుగులో రాత్రికి రాత్రే రాజశేఖర్ ను సూపర్ స్టార్ చేసిన సినిమా అంకుశం. కోడి రామకృష్ణ దర్శకత్వంలో ఎం.ఎస్.రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి దీన్ని నిర్మించారు. బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ ఈ సినిమా బద్దలు కొట్టింది. రికార్డులన్నీ బద్దలే 'అంకుశం' షూటింగ్ జరుగుతున్నప్పుడే, ఆ సినిమా కంటెంట్ మీద రాజశేఖర్‌కు విపరీతమైన నమ్మకం ఏర్పడింది. దీంతో నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి నుంచి తమిళ డబ్బింగ్ రైట్స్‌ను తానే సొంతంగా కొనుగోలు చేశారు. తెలుగులో సినిమా బ్లాక్ బస్టర్ అవగానే, తమిళ డబ్బింగ్ రైట్స్ కోసం నిర్మాతలు క్యూ కట్టారు. రూ. 3 లక్షలతో మొదలైన ఆఫర్, ఏకంగా రూ. 25 లక్షల వరకు వెళ్లినా రాజశేఖర్ తగ్గలేదు. తానే సొంతంగా తమిళంలో విడుదల చేసి, అప్పట్లో అక్కడ ఉన్న సూపర్ స్టార్ రజనీకాంత్ రికార్డులను సైతం బద్దలు కొట్టి సంచలనం సృష్టించారు. అంతేకాదు.. కన్నడలో రీమేక్ అయ్యి ఘనవిజయం సాధించింది. హిందీలో 'ప్రతిబంద్' పేరుతో మెగాస్టార్ చిరంజీవికి బాలీవుడ్‌లో తొలిసినిమా అయింది.

చాలా కాలం తర్వాత రాజశేఖర్ తనదైన శైలిలో ప్రేక్షకులను అలరించడానికి 'బైకర్' సినిమాతో వస్తున్నారు. ఏప్రిల్ 3న విడుదల కానున్న ఈ చిత్రంపై ఆయన ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉన్నారు. ఈ సినిమాలో రాజశేఖర్ బుల్లెట్ సునీల్ అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తారు. ఈ కథ విన్నప్పుడు నమ్మకం కలిగిందని, ఆడియన్స్ ఈ పాత్రను ఎంతలా మెచ్చుకుంటారో చూడాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను అన్నారు. రాజశేఖర్‌కు పర్సనల్‌గా బైక్స్ అంటే చాలా ఇష్టం. చిన్నప్పుడు అమ్మమ్మ గారి ఊర్లో బుల్లెట్ బండిపై తిరిగిన జ్ఞాపకాలే ఈ సినిమా చేయడానికి స్ఫూర్తి అని ఆయన తెలిపారు. ఒక ఆసక్తికరమైన జ్ఞాపకాన్ని పంచుకుంటూ.. 'శేషు' సినిమా సమయంలో ఆయన స్వయంగా ఒక యమహా 650 జజ బైక్ కొన్నారు. అయితే షూటింగ్‌లో ఆయన ఆ బైక్‌ను చాలా వేగంగా, రిస్క్ తీసుకుని నడపడం చూసి భయపడిన భార్య జీవిత, ఆయనకు తెలియకుండానే ఆ బైక్‌ను అమ్మేశారట ఆ విషయాన్ని రాజశేఖర్ చెబుతూ సరదాగా నవ్వుకున్నారు.

# అత్తతో కలిసి ఉజ్జయిని మహాకాళేశ్వరుడిని దర్శించుకున్న అక్షయ్ కుమార్..



బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'భూత్ బంగ్లా'. ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ అక్షయ్ కుమార్ బుధవారం తెల్లవారుజామునే ఉజ్జయినిలోని ప్రముఖ శైవక్షేత్రం శ్రీ మహాకాళేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఆయనతో పాటు అత్తగారు, సీనియర్ నటి డింపుల్ కపాడియా కూడా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అక్షయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, ఈ పర్యటన తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, కేవలం తన కోసమే కాకుండా దేశ ప్రజలందరి కోసం, తన కుటుంబం కోసం ప్రార్థనలు చేశానని తెలిపారు. మన దేశం ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాలకు చేరుకుంటూ, ప్రగతి పథంలో దూసుకుపోవాలని తాను కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇక సినిమా విషయానికి వస్తే, అక్షయ్ కుమార్ నటిస్తున్న 'భూత్ బంగ్లా' చిత్రానికి ప్రముఖ దర్శకుడు ప్రియదర్శన్ దర్శకత్వం వహిస్తున్నారు. దాదాపు 14 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ చిత్రంలో టబు, పరేష్ రావల్, రాజ్‌పాల్ యాదవ్, జిస్సు సేన్‌గుప్తా, అస్రాని, వామికా గబ్బి కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేప్ ఆఫ్ గుడ్ ఫిల్మ్స్ భాగస్వామ్యంతో బాలాజీ మోషన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కావడానికి సిద్ధంగా ఉంది.

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో పవిత్ర శిప్రా నది ఒడ్డున వెలసిన మహాకాళేశ్వరాలయం అత్యంత పవిత్రమైన ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా విరాజిల్లుతోంది. ఇక్కడ బ్రహ్మ ముహూర్తంలో తెల్లవారుజామున 3:30 నుండి 5:30 గంటల మధ్య జరిగే భస్మ హారతి పూజకు ఎంతో విశిష్టత ఉంది.

# స్వర్ణ దేవాలయంలో ప్రియాంక చోప్రా సేవలు.. గిన్నెలు కడుగుతూ కనిపించిన గ్లోబల్ స్టార్



గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా మరోసారి భారతీయ సంస్కృతిపట్ల ఉన్న గౌరవాన్ని చాటుకుంది. హాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించినప్పటికీ, తన మూలాలను మరచిపోలేదని నిరూపిస్తూ ఆమె తాజాగా పంజాబ్‌లోని స్వర్ణ దేవాలయంను దర్శించుకుంది. మంగళవారం (మార్చి 31) అమృత్‌సర్‌లోని ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించిన ప్రియాంక, సాధారణ భక్తురాలిలా సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి వెళ్లింది.. తలపై దుపట్టా కప్పుకుని ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఆలయంలో ఉన్న భక్తులు, సిబ్బందితో ఎంతో మర్యాదగా మెలుగుతూ పలువురికి సెల్ఫీలు కూడా ఇచ్చారు. అయితే, ఈ సందర్భనలో అందరినీ ఆకట్టుకున్న అంశం ఆమె చేసిన సేవ. ఆలయంలో భక్తులు వాడిన పాత్రలను మహిళలతో కలిసి ప్రియాంక స్వయంగా కడిగారు. స్టార్‌డమ్ ఉన్నప్పటికీ ఎలాంటి అహంకారం లేకుండా ఇలా సేవలో పాల్గొనడం నెటిజన్లను మెప్పిస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రియాంక వినయాన్ని చూసి అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. "ఎంత పెద్ద స్టార్ అయినా ఆమె విలువలు మర్చిపోలేదు",కామెంట్లు చేస్తున్నారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567